నవతెలంగాణ
మనకు తెలుగు దినపత్రిక
మెదక్
1
ఆదివారం | 08 డిసెంబర్ 2024 | www.navatelangana.com

తెలంగాణ ఏర్పాటులో భాగస్వాములందరికీ గౌరవించుకుంటాం



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ ఏర్పాటులో భాగస్వాములైనందరికీ ప్రజాపాలన విజయోత్సవాలలో "గౌరవించుకుంటామని రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఫాం హౌస్ కో మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రభుత్వ తరుపున మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానపత్రికను అందజేశారు. అనంతరం ఫాంహౌస్ వద్ద విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై తమ మధ్య ఎలాంటి చర్చ జరుగలేదని, రాజకీయాలు వేరని, ప్రభుత్వం తరుపున ఆహ్వానించడానికి తాము వచ్చినట్లు చెప్పారు. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడని అందుకే హైద్రాబాద్ ఇంచార్జి మంత్రిగా తానే స్వయంగా ఆహ్వానించినట్లు తెలిపారు. ఆయన వెంట ప్రోటోకాల్ చైర్మన్ వేణుగోపాల్, - ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకర్రావులు ఉన్నారు.

పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయం, సంగారెడ్డి లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు పోలీసు శాఖ వినియోగిస్తున్న వివిధ రకాల ఆయుధాల పని తీరును గురించి, ఏ ఆయుధాలను ఎలాంటి పరిస్థితులలో వినియోగించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్ ఎ.ఆర్.ఎస్ఐ, రమేష్ హెడ్ కానిస్టేబుల్, శివ కానిస్టేబుల్, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.


సమగ్ర కుటుంబ సర్వే చివరి అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి

అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి

నవతెలంగాణ-అమీన్ పూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నమోదుకు చివరి అవకాశంను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి కోరారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలు, అన్ని కాలనీల వాసులు, గ్రేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్లు, ఇటీవల మున్సిపల్‌లో విలీనమైన అన్ని గ్రామాల ప్రజలు కిష్టారెడ్డి పేట, పటేల్ గూడ, ఐలాపూర్, ఐలాపూర్ తండా, సుల్తాన్ పూర్,దయారా పరిధిలోని ప్రజలు సమగ్ర కుటుంబ సర్వే సమయంలో అందుబాటులో లేని వారు ఏదయినా కారణాలతో సర్వేలో వివరాలు నమోదు చేసుకో లేనిచో ఫోన్ నెంబర్లలో 9885465065, 9963640541 సంప్రదించడం లేదా మీ ప్రాంతానికి వచ్చే మా ఎన్యూమరేటర్‌లను సంప్రదించాలన్నారు. ఈ చివరి అవకాశంను ఉపయోగించుకొని ప్రజలందరు కుటుంబ సర్వేలో నమోదు చేసుకోవాలని కమిషనర్ జ్యోతి రెడ్డి కోరారు.

కరెంట్ షాక్‌కు గురై రైతు మృతి



నవతెలంగాణ-న్యాల్‌కల్

విద్యుత్ ప్రమాదవశాత్తుకు గురై చినిగే పల్లి గ్రామానికి చెందిన రైతు రామ్ రెడ్డి శనివారం ఉదయం మృతి చెందాడు. ఈ సంఘటన న్యాల్‌కల్ మండలంలో హద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చినిగే పల్లి గ్రామ శివారులో చెరువు దగ్గర ఒకటిన్నర ఎకరాలు ఉల్లిగడ్డ పొలంలో నీరు వదిలేందుకు ఇంటి నుండి వెళ్లాడు. తర్వాత పక్క గ్రామమైన మరియంపూర్ గ్రామ శివారులో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు కరెంట్ వెయబోయి కరెంట్ షాక్ తగిలి రైతు రామ్ రెడ్డి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. కరెంట్ షాక్‌తో రైతు మృతి చెందడంతో విద్యుత్ అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్ల రాజశేఖర్ పేర్కొన్నారు. పేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గాగ్రామస్తులు కోరారు.

తడి, పొడి చెత్త బుట్టల పంపిణీ



నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన చేతుల మీదుగా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా శనివారం సదాశివ పేట పట్టణంలోని 12 వ వార్డు ప్రజలకు తడి, పొడి చెత్తను సేకరించేందుకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రతి ఇంటికి రెండు డబ్బాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇండ్లలోని తడి, పొడి చెత్తను వేరు చేసి ఈ రెండు డబ్బాలలో వేయాలన్నారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ ఇంటి వద్దకు వచ్చినప్పుడు ఈ రెండు డబ్బా లను ఇచ్చినట్లయితే వారు కూడా వేరుగా తీసుకెళ్లడానికి వీలుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శివ, నరేష్ మరియు వార్డు ప్రజలు సంగమేశ్వర్, ఫయాజ్, మాణిక్యం, సురేష్, శ్రీనివాస్, షకీల్, తాలెల్మా రాము, పరమదాసు, వెంకటేశం, సోమ శంకర్, మహిళలు సునిత, మల్లమ్మ, లక్ష్మి, సులోచన, అహల్య, తస్లీమ్, ఆర్.పి శారద, ఓ.బి అనిత, సోమ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలు బలపర్చాలి

సీపీఐ(ఎం) మహాసభలకు విరాళాలివ్వండి

ఇంటింటి ప్రచారంలో అతిమేల మాణిక్




నవతెలంగాణ-చౌటకూర్

ప్రజా పోరాటాలను బలపర్చాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల జయప్రదం కోసం విరివిగా విరాళాలు ఇవ్వాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ కోరారు. మండలంలోని ఏటిగడ్డ లింగంపల్లిలో శనివారం ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాటా్లడుతూ సంగారెడ్డిలో మొదటి సారిగా సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. నిరుద్యోగం, పేదరి కం, ధరలు పెరుగుదల , రైతుల ఆత్మహత్యల వంటి సమస్యలపై ప్రజల పక్షాన పోరాడేది ఒక్క ఎర్రజెండా మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు శాశ్వతమైన పరిష్కారం చూపేది కూడా ఎర్రజెండానే అని అన్నారు. దేశం లోని సమస్యలన్నిటికీ సీపీఐ(ఎం) సూచించే ప్రతా య్మాన్నయ విధానాలే పరిష్కారమని ఆయన వివరించారు. ప్రజల సమ స్యలన్నీ పరిష్కారం కావాలంటే దేశం ముందుకు పోవాల ంటే సీపీఐ(ఎం) చూపే మార్గం తప్ప వేరే మార్గం లేదని తెలిపారు. దేశంలో పేదరికం పోవాలన్న, అవినీతి పోవా లన్న, అన్ని సమస్యలు పరిష్కారం కావాలన్నా, ధరలు పెరగ కుండా ఉండాలన్న, ప్రజలందరి జీవితాల్లో మార్పు రావాలం టే ప్రత్యామ్నాయ రాజకీయాలు అవసరమని ఆయ న అన్నారు. రైతులు, కార్మికులు, ప్రజల సమస్యలపై నిరం తరం పోరాడుతూ ప్రజా ఉద్యమాలకు ఊపిరిగా సీపీఐ(ఎం) ఉంటుందన్నారు. వచ్చే జనవరి 25, 26, 27, 28 తేదీలలో సంగారెడ్డిలో రాష్ట్ర 4వ మహాసభలు జరగనున్నయన్నారు. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 1000 మంది ప్రతినిధులు, జాతీయ, రాష్ట్ర నాయ కులు హాజరవుతున్నారన్నారు. జనవరి 25న సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ, ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రజలం దరూ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పి అశోక్, నాయకులు గంగారాం, రాజు, శ్రీహరి, సదానందం, మహిపాల్, ప్రవీణ్, లింగమయ్య దుర్గయ్య పాల్గొన్నారు.

భీమ్రా కార్యదర్శి సంజీవ్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



భీమ్రా గ్రామ పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌ను సస్పెం డ్ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో అశోక్ చక్ర వర్తికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి నల్లపల్లి రమేష్ మాట్లాడుతూ కంగ్టి మండల కేంద్రంలోని భీంరా గ్రామ పంచాయతీ కార్యదర్శి సంజీవ్ తన విధులు నిర్వహించకుండా ఇష్టం వచ్చినప్పుడు రావడం అర గంట లేదా గంట సేపు ఉండి వెళ్ళిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామస్తులు ఏదైనా అవసరం ఉండి కాల్ చేసినప్పుడు వాళ్లతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం జరుగుతుందన్నారు. ఈ విషయం మీద కంగ్టి మండల అధికారి సత్తయ్యకు గతంలోనే పిర్యా దు చేయడం చేశామన్నారు. కార్యదర్శిపై ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆయనను సస్పెండ్ చేసి ప్రజలకు అందు బాటు లో ఉండే పంచాయతీ కార్యదర్శి ని నియమించాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఫించన్ల కోసం...
వికలాంగుల కొట్లాట

జిల్లా	ఫించన్‌దారులు
సంగారెడ్డి	14041
సిద్దిపేట	14745
మెదక్	8332
మొత్తం	37118

- అమలు కాని రూ.6 వేల ఫించన్
- సమయానికందని పాత పింఛన్
- ఇచ్చిన హామీ నెరవేర్చాలని దశల వారి పోరాటం
- 10న చలో హైదరబాద్ కార్యక్రమం
- ఫించన్ పెంచే వరకు పోరాటం:ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"ఈ నెల మాత్రమే పాత ఫించన్ వస్తది. వచ్చే నెల నుంచి రూ.6 వేల ఫించన్ మీ చేతికందుతది. అధికారంలోకి రాగానే సాధారణ ఫించన్లతో పాటు వికలాంగులకు కూడా రూ.2 వేల చొప్పున పెంచుతాం. దైర్యంగా ఉండండి' ఇదీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీ. ఏడాది పాలక ముగిసిన సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్న ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమకు రూ.6 వేల ఫించన్ అమలు చేయాలని వికలాంగులు రోడ్లెక్కి కొట్లాడుతున్నారు. దశల వారిగా ఆందోళనలు చేశారు. ప్రభుత్వంతో తేల్చుకునేందుకు ఈ నెల 10 చలో హైదరాబాద్‌కు తరలిపోనున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆసరా ఫించన్‌దారులు సర్కార్ సాయం కోసం ఎదురు చూస్తున్నారు. అందులో నిస్సాయులైన వికలాంగులు ఎంతో ఆశతో చూస్తున్నారు. అదిగో ఇదిగో అంటూ ఏడాది పాటు కాల యాపన చేయడంతో రోడ్లెక్కి ఆందోళనకు పూనుకుంటున్నారు. మరో పక్క కొత్తగా సదరన్ క్యాంపుల్లో వికలత్వ సర్టిఫికెట్స్ పొందిన వాళ్లకు సైతం ఫించన్లు మంజూరు చేయలేదు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 37118 మంది వికలాంగులు ఫించన్‌దారులుగా ఉన్నారు. సిద్దిపేట జిల్లాలో 14041 మంది, సంగారెడ్డి జిల్లాలో 14745 మంది, మెదక్ జిల్లాలో 8332 మంది వికలాంగులకు ఫించన్స్ వస్తున్నారు. వీరితో పాటు మరో పది వేల మంది వరకు ఫించన్స్ మంజూరు కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేశారు.

నిస్సాయ స్థితిలో ఫించనే ఆధారం

మానసిక, శారీరక వికలత్వం కల్గిన వాళ్లల్లో ఎక్కువ మంది ఇతరుల సహాయపైనే ఆధారపడాల్సి వస్తది. చాలా వరకు ఆత్మాభిమానంతో చేయగల్గిన



పనిని చేస్తూ వస్తున్నారు. అందులో సర్కార్ ఇచ్చే ఆసరా ఫించన్ వికలాంగులకు ఎంతో సహాయ కారిగా ఉపయోగపడుతుంది. గత ప్రభుత్వంలో నెలకు రూ.4 వేల వరకు పింఛన్ పొందారు. ఈ ప్రభుత్వం రాగానే రూ.6 వేలు అమలు చేస్తామని చెప్పింది. ఏడాది కావస్తున్న ఇచ్చిన హామిని నెరవేర్చకుండా కేవలం పాత ఫించన్ డబ్బులు మాత్రమే ఇస్తున్నారు. అయితే నెలవారి అవసరాలకు ఉపయోగపడే ఫించన్ డబ్బులు పెంచకపోవడం వల్ల వికలాంగులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. కుటుంబ పోషణ, ఆరోగ్య సమస్యలు, ఇతర అవసరాల కోసం తమకిచ్చే ఫించన్‌ను రూ.6 వేలు వెంటనే ఇవ్వాలని కోరుతున్నారు. ఫించన్ పెంచితే తమకు ఎంతో కొంత ఉపయోగపడుతుందని అంటున్నారు.

10న చలో హైదరబాద్

రూ.6 వేల ఫించన్ ఇవ్వాలని, దరఖాస్తు చేసుకున్న వాళ్లకు ఫించన్ మంజూరు చేయాలని, బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం బడ్జెట్ కేటాయించాలని, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో 3 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వికలాంగులు పోరాడుతున్నారు. ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశల వారి పోరాటానికి పిలుపు నివ్వడంతో ఇప్పటికే ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. మూడు జిల్లాల్లోనూ వికలాంగులు కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలివ్వడం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది వికలాంగులు చలో హైదరాబాద్‌కు తరలిపోనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వేలాది మంది వికలాంగులు హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లేందుకు సిద్ధమయ్యారు. జిల్లాల వారిగా సమాశాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల వారిగా టార్గెట్స్ తీసుకుని హైదరాబాద్‌కు వెళ్లేందుకు వాహనాలు సమకూర్చుకుంటున్నారు. హైదరాబాద్ సమీపంగా ఉన్న పటాన్‌చెరు, సంగారెడ్డి, ఆందోల్, జహీరాబాద్, నర్సాపూర్, మెదక్, గజ్వేల్, సిద్దిపేట వంటి ప్రాంతాల్లోంచి ఎక్కువ మంది వికలాంగులు చలో హైదరాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

రూ.6 వేల ఫించనిచ్చే వరకు పోరాటం

: కె.నర్సిములు



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.6 వేల ఫించన్ ఇవ్వాలి. అప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పోరాటం కొనసాగుద్ది. మండల, జిల్లా స్థాయిలో వివిద రూపాల్లో ఇప్పటికే ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాం. ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఎన్నికల్లో ఓట్ల కోసం చెప్పిన మాటల్ని విస్మరించిన ప్రభుత్వం తమ పట్ల ఇట్లనే నిర్లక్షంగా వ్యవహరిస్తూ మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం. 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో హాజరయ్యేందుకు సిద్ధమయ్యాం.

ప్రత్యమ్నాయ రాజకీయాలు, విధానాలు సీపీఐ(ఎం)కే సాధ్యం

- ప్రత్యమ్నాయ రాజకీయాలు విధానాలు సీపీఐ(ఎం)కే సాధ్యం
- అన్నింటికీ పరిష్కారం ఎర్రజెండానే
- సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని రక్తదాన శిబిరం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రత్యమ్నాయ రాజకీయాలు విధానాలు సీపీఐ(ఎం)కే సాధ్యమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.రాజయ్య అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని రాజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) సూచించే ప్రత్యమ్నాయ విధానాలే పరిష్కారమన్నారు. ప్రజల సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే, దేశం ముందుకు పోవాలంటే సీపీఐ(ఎం) సూచించే ప్రత్యమ్నాయ మార్గాలే తప్ప మరో మార్గం లేదన్నారు. దేశంలో పేదరికం, అవినీతి పోవాలన్నా, సమస్యల పరిష్కారం, ధరలు పెరగకుండా, ప్రజలందరి జీవితాల్లో మార్పు రావాలంటే ప్రత్యమ్నాయ రాజకీయాలు అవసరమన్నారు. కార్మికుల, ప్రజల, రైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం) అని తెలిపారు. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా సీపీఐ(ఎం) పని చేస్తునందన్నారు. రక్తదానం చేయడం వలన ఎందరో జీవితాలలో వెలుగును నింపిన వారమవుతామన్నారు. సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా ముందుంటుందన్నారు. జనవరి 25 నుంచి 28వ తేది వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రాష్ట్ర నాలుగవ మహాసభలు జరగనున్నాయని ఆయన తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు, ఈ మహాసభలకు కేంద్ర నాయకులు హాజరవుతున్నారన్నారు. మొదటిరోజు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, అందరూ సహాయ సహకారాలు అందించి సభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి రాజు, అనిత సిస్టర్, సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) నాయకులు రామకృష్ణ, నర్సింహులు, శాంత కుమార్, లకాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాల పరిష్కారమే మా ఎజెండా

ఏడాదిలోనే సీఎం రేవంత్ రెడ్డి తన మార్కు పాలన ఇచ్చిన హామీలకు మించి సంక్షేమ పథకాలు అమలు - రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-పటాన్ చెరు

ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్, నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు. శనివారం పటాన్‌చెరు మండలం బచ్చుగూడ గ్రామంలో పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలలో రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేండ్ల పాటు నిర్లక్ష్యం చేసిన అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఏడాదిలోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన మార్కు పాలనను చూపిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని విడతల వారీగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీని పూర్తి చేశామన్నారు. పదేండ్ల పాటు గత ప్రభుత్వం నిరుద్యోగులను గాలికొదిలేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఏడాదిలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధారాణి, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు..



షాహిన్ టాలెంట్ టెస్ట్ బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ-జహీరాబాద్

షాహిన్ విద్యా సంస్థల సేవా దృక్పథంతో చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో ఎంతో ఆదరాభిమానాల్ని పొందుతున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం షాహిన్ టాలెంట్ టెస్ట్ బ్రోచర్‌ను మంత్రి నివాసంలో మాజీ టీఎస్ ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్, షహీన్ గ్రూప్ సంస్థల చైర్మన్ మహమ్మద్ ఫురాన్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. విద్యా సంస్థ యాజమాన్యం విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్నటువంటి షాహిన్ టాలెంట్ టెస్ట్ ఎంతో ఆదరణ అభిమానులతో కూడుకున్నదన్నారు. విద్యారంగంలో మార్పుకు షాహీన్ గ్రూప్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. షాహీన్ విద్యా సంస్థల చైర్మన్ మహమ్మద్ ఫురాన్ మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్‌లో నైపుణ్యాన్ని ప్రదర్శించిన



విద్యార్థులకు కోటి రూపాయల వరకు స్కాలర్షిప్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లో కనబరిచిన ప్రావీణ్యాన్ని బట్టి వారికి స్కాలర్షిప్ అందజేస్తామన్నారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు ఈ సంవత్సరానికి సంబంధించి ఈ నెల 29 న నిర్వహించబడే టాలెంట్ టెస్ట్‌లో హాజరై పరీక్షలో తమ నైపుణ్యాన్ని కనపర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉజ్వల రెడ్డి, హనుమాన్ జావేద్, సయ్యద్ ఫరాఖాన్, ఆఫీస్ ముబీన్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోమ శేఖర్, అనుముల రాంచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డి జిల్లా శాఖ సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్ అధ్యక్ష తన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని అదే విధంగా కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2004 కు ముందు నోటిఫికేషన్ల ద్వారా నియామకమైన డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు ఇతర శాఖల్లోని ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డిఎలను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ పిఆర్‌సి కమిషన్ వేసి సంవత్సర కాలం దాటిన రిపోర్ట్ తెప్పించుకోకపోవడం గడువు పెంచుతూ పోవడం సరికాదని. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు రాజారెడ్డి, సంజీవయ్య, రాంచందర్ భీంవంశీ, భాస్కర్, సుభాష్ బాబు, గీతామాలిని, కంరోద్దీన్, వెంకట్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు బిచ్చయ్య, జనార్దన్ రెడ్డి, నాసర్ పటేల్, మర్రి ప్రశాంతి, విజయ్ భాస్కర్, మల్లికార్జున్, బాబు రావ్, విఠల్, జిల్లా కార్యదర్శులు అశోక్ కుమార్, చంద్రప్రకాశ్, రాంతీర్థ్ నర్సింలు, సుమలత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై..
యూటీఎఫ్ అలుపెరగని పోరాటం



- ఎన్నో నిరసనలు.. ఇంకెన్నో ఉద్యమాలు
- సంఘం ఏర్పాటు నుంచి ఉపాధ్యాయుల సమస్యలపై నిత్యం పోరాటాలు
- ఎన్నో చారిత్రాత్మక విజయాలు
- నేటి నుంచి జిల్లా మహాసభలు ప్రారంభం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

1974లో ఏర్పాటై.. నాటి నుంచి నిత్యం ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్‌యూటీఎఫ్ అలుపెరగని పోరాటాలు చేస్తున్నది. ఎన్నో నిరసనలు.. మరెన్నో ఉద్యమాలు. ఫలితంగా అనేక విజయా లను సాధించి ఉపాధ్యాయులకు బాసటగా నిలుస్తున్నది. అలాంటి యూనియన్ సంగారెడ్డి జిల్లా 6వ మహాసభలు సాయిబాబా ఫంక్షన్ హాల్ నారాయణఖేడ్‌లోనేడు(ఆదివారం),రేపుఉనంగా జరగయనున్నాయి.

ఈ మహాసభలకు 300 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.. ఈ ప్రతినిధులు రెండ్రోజులపాటు ఉండే విధంగా స్థానిక కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశాయి. దాంతో నారాయణఖేడ్ పట్టణంతా టీఎస్‌యూటీఎఫ్ ఎర్రజెండాలతో ఎరుపుమయమైంది. కాగా ఈ మహాసభల్లో.. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, ఉపాధ్యాయ సమస్యలు తీర్చాలని ఈ మహాసభల్లో చర్చించి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుంది. ఈ చర్చల్లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయకత్వం, కార్యకర్తలు పాల్గొంటారు. మొదటిరోజైన నేడు 'విద్యా సదస్సు నూతన విద్యా విధానం 2020- విద్యారంగ పరిణామాలు' అనే అంశంపై ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ గారు ప్రసంగిస్తారు. విద్యారంగ సమస్యల పట్ల టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య మాట్లాడతారు. రెండోరోజైన 9న ప్రతినిధుల సభ నిర్వహించబడుతుంది. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి హాజరవుతారు. ప్రతినిధుల సభలో విద్యారంగ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన తీర్మానాలను చర్చించి సభ ఆమోదిస్తుంది. తదనంతరం తక్షణ కర్తవ్యాలు తీసుకొని, సంఘ నిర్మాణం కార్యక్రమం ఉంటుంది.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదసులు నిర్వహించి జిల్లాలో మహిళా ఉపాధ్యాయుల సమస్యలపై ఎజెండా లోకి తెచ్చింది. జాయింట్ ఫోరం ఫర్ ఓ పి ఎస్ రాష్ట్ర సదస్సు నిర్వహించింది. సీపీఎస్ వ్యతిరేకంగా ఈ సదస్సు నిర్వహించడం జరిగింది. అక్రమ బదిలీలు ఆపాలని సీఎంఓ నుంచి అక్రమ బదిలీ తెచ్చుకున్న వాటిని ఆపాలని డీఈవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది. కేజీబీవీ యుఆర్ఎస్ ఉపాధ్యాయుల సమస్యలపై ఉపాధ్యా యులకు మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని ఇతర డిమాం డ్లతో పోరాటాలు నిర్వహించింది. రెసిడెన్షియల్ టీచర్ల సమ స్యల పై పోరాటాలు చేపట్టింది. మణిపూర్ ఘటనపై ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించింది. గాజా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని.. శాంతి ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి ఎన్నో పోరాటాలను చేపట్టింది.



సామాజిక సేవా కార్యక్రమాలు

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో తెలిసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం నిర్వహించింది. కరోనా కష్టకాలంలో 50 లక్షల రూపాయలతో నిత్యవసర సరుకులను జిల్లా ప్రజలకు అందించింది. కరోనాకాలంలో ఆన్లైన్ తరగతుల నిర్వాణ ప్రభావం పైన సర్వే నిర్వహించి భౌతిక తరగతులకు ఆన్లైన్ తరగతులు అత్యానయం కాదని భౌతిక తరగతులు నిర్వహించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేసింది. ఇప్పటివరకు చనిపోయిన 32 మంది ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు సంక్షేమ నిధి పథకం ద్వారా ఒక కోటి 92 లక్షల రూపాయలు ఇప్పించింది.

అన్ని ఏర్పాట్లు పూర్తి..



ఈ మహాసభలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. రెండు రోజులపాటు భోజనాలు, డెకరేషన్ ప్రతినిధుల ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేశాం. ఈ మహాసభల జయప్రదం కోసం ఇక్కడ స్థానిక కమిటీలు కృషి చేశాయి.

-అశోక్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు

విజయాలు..

7.5శాతం ఫిట్మెంట్ ప్రభుత్వం ప్రతిపాదించగా టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఐక్యవేదిక ఏర్పాటు చేసి పోరాటం ఫలితంగా 30శాతం ఫిట్మెంట్ పిఆర్సి సాధించింది. టీఎస్ యుటిఎఫ్ నిరంతర పోరాటాల ఫలితంగా ఉపాధ్యాయుల బదిలీలు పదోన్న తులు జరిగాయి.సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉంచిన పండిట్ పీఈటీల పోస్ట్ అప్గ్రేడేషన్ నిర్వహించి ప్రమోషన్లు ఇప్పించడం జరిగి ంది. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మరియు టీఎస్ యుటిఎఫ్ నిరంతర పోరాటం ఫలితంగా అన్ని పాఠశాలలకు సర్వీసు పర్సనల్‌ను నియమించారు.

నేడు విద్యా సదస్సు



విద్యా సదస్సులో భాగంగా నేడు 'నూతన విద్యా విధానం2020- విద్యారంగ పరిణామాలు' అనే అంశంపై ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ ప్రసంగిస్తారు. విద్యారంగ సమస్యల పట్ల టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య మాట్లాడతారు. రెండోజైన రేపు ప్రతినిధుల సభ నిర్వహిస్తారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి హాజరవుతారు. ప్రతినిధుల సభలో విద్యారంగ అభివృద్ధి కోసంప్రవేశపెట్టిన తీర్మానాలను చర్చించి సభ ఆమోదిస్తుంది.తదనంతరం తక్షణ కర్తవ్యాలు, సంఘ నిర్మాణం కార్యక్రమం ఉంటుంది.

- బి.సాయిలు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్యరావు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గంలో శనివారం జరిగిన వివిధ శుభకార్యాల్లో ఎమ్మెల్యే మాణిక్య రావు డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌తో కలిసి పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించే వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వివిధ వివాహ, ఇతర శుభకార్యాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, మాజీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్లు నీల వెంకటేశం , నర్సింహ గౌడ్,పాక్స్ చైర్మన్ మచ్చెందర్, సీనియర్ నాయకులు ఉద్యమకారులు నామా రవికిరణ్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం పాల్గొన్నారు.

తులసి గుప్తను పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్యరావు

నవతెలంగాణ-జహీరాబాద్



కార్యకర్తలు ఎక్కడ ఇబ్బందులకు గురైనా వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు కోలుకొని ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన ఉద్యమకారుడు సీనియర్ నాయకులు తులసి దాస్ గుప్తాను శనివారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుల సంజీవ్‌రెడ్డి, మాజీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, సీనియర్ నాయకులు ఉద్యమకారులు నామా రవికిరణ్ , మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, యువ నాయకులు చిన్న రెడ్డి, రాథోడ్ భీమ్ రావ్ నాయక్, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



కల్హేర్ మండలంలోని మీరా?న్ పేట గ్రామానికి చెందిన నీరుడి మొగులయ్య కుమారుడు దత్తు వివాహం శనివారం ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎన్. యాకోబు, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాంపల్లి రాజు, నాయకులు బ్రహ్మం, రాజు, బాలు, రాములు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోళ్లు నిలిపివేత



నవతెలంగాణ-మునిపల్లి

రెండు రోజులపాటు సీసీఐ కొనుగోలు నిలిపివేస్తున్నట్లు రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి, సీసీఐ కమర్షియల్ ఆఫీసర్ రఘువీర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నింగ్ మిల్లులో పత్తి నిల్వ ఎక్కువగా ఉండడంతో ఈనెల 8న (ఆదివారం), 9న (సోమవారం) రెండు రోజులపాటు సీసీఐ కొనుగోళ్లు జరగవన్నారు. మంగళవారం కొనుగోలు ప్రారంభమైతాయని తెలిపారు. ముఖ్యంగా కేంద్రాలకు పత్తి తీసుకువచ్చే రైతులు ఈ విషయాన్ని గమనించాలని వారు కోరారు.

ముజంమిల్‌కు శుభాకాంక్షలు తెలిపిన తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్



యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కోహిర్ మండల్ యూత్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మొహమ్మద్ ముజామిల్ జహీరాబాద్ పట్టణంలోని టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ నివాసానికి వచ్చి కలిశారు. మొహమ్మద్ ముజామ్ మిల్‌కు పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హనాన్ జావిద్ యూసుఫ్ పటేల్, మజీద్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామానికి చెందిన పాపిరెడ్డికి మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయక నిది నుంచి రూ.15000 సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సంగారెడ్డి శాసన సభ్యులు చింత ప్రభాకర్ సహకారంతో శనివారం గ్రామ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి ఆధ్వర్యంలో చెక్కుని ఆ కుటుంబానికి అందించారు. సమస్యలను వెంటనే గమనిస్తూ వారి సమస్యలకు అండగ నిలుస్తున్న శాసనసభ్యులు చింత ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి. మాజీఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,మాజీ సొసైటీ డైరెక్టర్ శివరాజ్, జంగం సామి కాశి గజ్జల మల్ రెడ్డి ప్రభు గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

108లో మెడికల్ టెక్నీషియన్, డ్రైవర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కల్హేర్

108 గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ అంబులెన్స్ వాహనంలో ఈఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పైలట్ డ్రైవర్ ఉద్యోగాల నియామకాల కొరకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ సంగారెడ్డి జిల్లా ఈఎంఈ షేక్ శాలి హుస్సేన్ తెలిపారు. వారు శనివారం నాడు ఓ ప్రకటనలో మాట్లాడుతూ 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ అంబులెన్స్ వాహనంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఈఎంటి, డ్రైవర్ పైలట్ పనిచేయుట కొరకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కొరకు డిగ్రీ బీఎస్సీ లైఫ్ సైన్స్, డిఎంఎల్ టి, ఎంఎల్ టి, జిఎన్ఎం, బిఎస్సి నర్సింగ్, బీఫార్మసీ, ఏఎన్ఎం, విద్యా అర్హతలు కలిగి ఉండాలి. 108 మరియు 102 డ్రైవర్ పైలట్ ఉద్యోగాల కొరకు కనీసం పదవ తరగతి డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు బ్యాడ్జ్ మరియు మూడు సంవత్సరముల అనుభవం కలిగి ఉండాలి. ఆయన తెలుపబడిన అర్హతలు కలిగిన అభ్యర్థులు డిసెంబర్ 9 సోమవారం ఉదయం 10 గంటల సాయంత్రం వరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని 108 ఆఫీస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని అదే రోజు ఇంటర్వ్యూకి హాజరుకావాలని పిఎం జనార్ధన్ ఈఎంఈ హుస్సేన్ తెలిపారు. ఇంటర్వ్యూలు ఉమ్మడి మెదక్ జిల్లా మేనేజర్ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని రావాలని తెలిపారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

నవతెలంగాణ-కొండాపూర్



అయ్యప్ప స్వామి మహా పడిపూజ కొండాపూర్ మండలంలోని శివన్నగూడెం గ్రామంలో శనివారం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు సాయినాథ్ హాజరై మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ స్వీకరించి నిష్ఠతో స్వాములు దీక్షలు చేయడం వల్ల వాళ్ల లోపల ఉన్న చెడును వదిలి మంచి మార్గాన్ని నడవడానికి ఉపయోగపడుతుందన్నారు. మాలదారులందరూ క్రమశిక్షణతో అయ్యప్ప దీక్షను ముగించుకోవాలని కోరారు. ఈ పడిపూజకు అయ్యప్ప స్వాముల అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏం.విట్టల్, మాజీ గ్రామ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి,గంగారం మాజీ ఎంపీటీసీ అంజిరెడ్డి, గ్రామమాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ అరవింద్ రెడ్డి, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నర్సింలు, శేఖర స్వామి అంజయ్య, మని కృష్ణ, శ్రీధర్ రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

డిసెంబర్ 30లోపు తాగునీటి సమస్యను పరిష్కరించాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

నవంబర్ 30న జరిగిన బొల్లారం మున్సిపాల్టీ సర్వసభ్య సమావేశంలో తాగు నీటి సమస్యలపై సభ్యులు లేవనెత్తిన సమస్యలపైన శనివారం హెచ్ఎండబ్ల్యుఎస్ జిఎం, ఇతర ఉన్నత అధికారులతో సమావేశమై డిసెంబర్ 20వ తేదీ లోపు బొల్లారం మున్సిపాల్టీ తాగునీటి సమస్యలని పరిష్కరించాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ఆదేశించారని బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఏదైతే ప్రజలకు కష్టాలు ఉంటే మేము ముందుండి కొట్లాడుతామని హామీ ఇచ్చామని, అదే హామీ ప్రకారమే ఎంపీతో చెప్పి బొల్లారం సమస్యల మీద పోరాటం చేస్తున్నామన్నారు.

ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-వట్‌పల్లి



మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ మేరకు మొదటి రోజు ఖాదీరాబాద్ పాఠశాలలో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు సీఎం కప్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దిగంబరావ్ కార్యదర్శి మల్లేశం తదితర ఉపదేశి ఇబ్బంది పాల్గొన్నారు

త్రివిధ దళాల సేవలు మరువలేనివి

నవతెలంగాణ-సంగారెడ్డి



దేశ రక్షణ కోసం జీవితాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేస్తూ తమ భార్య పిల్లలను ఇంటి దగ్గరేవుంచి దేశ సరిహద్దుల్లో భారత దేశ రక్షణ కొరకు, భారత ప్రజల సుఖశాంతుల కొరకు అనుక్షణం పనిచేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు ఎప్పటికి మరవలేనివని అందుకే వారి సంక్షేమానికి ప్రతి ఒక్క భారత దేశ పౌరువుడు తనవంతుగా చేయూతనందిస్తూ వారికి సంఘీభావము తెలుపుట అత్యవసరమని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ తన వంతు విరాళమును అందజేసి సైనికులకు, మాజీ సైనికులకు, మాజీ సైనిక వితంతువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశ బద్రతలో భాగంగా శత్రువుల దాడుల్లో అమరులై తమ ప్రాణాలను సైతం ఖాతరు చేయకుండా భారత దేశ ప్రజలకు రక్షణ కవచంలా అనునిత్యం కాపాల ఉంటున్నారని కొనియాడారు. జిల్లా ప్రజల నుండి సేకరించిన విరాళాలను ప్రాణ త్యాగం చేసిన కుటుంబాలకు అందచేయడం జరుగుతుందని తెలిపారు. దేశ రక్షణ కొరకు చేసిన త్యాగాల కన్న మించిన త్యాగం మరి ఏదిలేదని కొనియాడినారు. ఈ కార్యక్రమములో అడిషనల్ కలెక్టర్ మాధురి, అడిషనల్ ఎస్పీ డాక్టర్ అశోక్, తూపాజి అనంత కిషన్, రీజినల్ సైనిక సంక్షేమ శాఖ అధికారి సత్య , శివకుమార్, నాగేశ్వరరావు మాజీ సైనిక్ ఉద్యోగులు లక్ష్మీనారాయణ, దశరథ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణ,మండల పరిధిలో గల అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రిలో చికిత్స పొందిన పలువురు పేదలకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పంపిణీ చేశారు. శనివారం సదాశివపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పట్టణ, మండలానికి చెందిన 25 మంది లబ్దిదారులకు రూ. 7 లక్షల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ సర్పంచ్‌లు లక్ష్మారెడ్డి, రాములు, మున్సిపల్ కౌన్సిలర్‌లు ఇంద్ర మోహన్ గౌడ్, మాజీ ఎంపిటిసి అల్లం లలిత, మాధవరెడ్డి, అహ్మద్, మాజీ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, నాయకులు శివరాజ్ పాటిల్, సత్యం, మోబిన్, జున్ను, బారడి శివ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కోదూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



టియుఐఎఫ్డిసి ద్వారా రూ.20 కోట్ల రూపాయల నిధుల తో నారాయణఖేడ్ పట్టణంలోని 15 వ వార్డు నెహ్రూ నగర్ కాలనీ, 9వ వార్డు (వివేకానంద స్కూల్), 1వ వార్డు చాంద్ ఖాన్ పల్లి), 8వ వార్డు(మన్సూర్ పూర్), 7వ వార్డు(రాం మందీర్), 11 వ వార్డు గల (నాగెరేష్ మందీర్), 6 వ వార్డు(రాధాకృష్ణ మందిరం), 10 వార్డు(వెంకటేశ్వర టాకిస్), 12 వ వార్డు, 2వ వార్డు,14 వ వార్డులలో సీసీ రోడ్లు, సీసీ మురికి కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ సెట్కార్ లు శంకుస్థాపనలు శనివారం చేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ... నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపెడతామని, గత పాలకుల నిర్లక్ష్యం వలన ఖేడ్ పట్టణాన్ని పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేదని, మా ప్రభుత్వం లో పట్టణాన్ని అభివృద్ధి చేసి ప్రతి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మిస్తామని అన్నారు.. అలాగే పట్టణంలో తాగునీటి కోసం 23 కోట్ల రూపాయలతో మంజూరు చేసి ప్రతి ఒక్క వార్డుకి నీరు అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి కేంద్రాన్ని పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద, రాజేష్, మాజిద్, నర్సింలు, హన్మండ్లు, సద్దాం, రామకృష్ణ,అభిషేక్ షెట్కర్ కౌన్సిలర్లు, తహేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వినోద్ పాటిల్,పండరి రెడ్డి, ముంతాజ్ సెట్, మాజీ ఎంపీటీసీ లు, సిద్దా రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, శంకర ముదిరాజ్, యాదవ రెడ్డి మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తిలోకి ఇతర కులాలవారికి అనుమతించొద్దు

నవతెలంగాణ-సంగారెడ్డి



కల్లుగీత వృత్తిలోకి ఇతర కులాల వారిని అనుమతించవద్దని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం సంగారెడ్డి లోని ప్రజా సంఘాల భవన్‌లో ఎస్.ఆశన్న గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కల్లుగీత వృత్తి చేయని వారితో కొంత మంది ఎక్సైజ్ అధికారులు కుమ్మక్కై, అవినీతికి పాలు పడుతూ వారికి కల్లుగీత ట్యాపింగ్ టెస్టింగ్ నిర్వహించి కళ్ళు గీయడం రాకున్నా వారిని గీతా కార్మికులుగా ధ్రువీకరిస్తూ కొత్త టిఎఫ్‌టి లైసెన్సులు ఇప్పించేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. వెంటనే వాటిని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సొసైటీలలో కూడా సభ్యత్వాలు ఇవ్వకూడదన్నారు. ఒకవేళ ఇలాగే కొనసాగితే ఈ నెల 20న కల్లుగీత కార్మికులు గౌడ సోదరులతో ఎక్సైజ్ కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. గత సంవత్సరం నుండి టిఎఫ్‌టి లైసెన్సుల కోసందరఖాస్తు చేసుకున్న కల్లుగీత కార్మికులకు అరులైన వారిని గుర్తించి వెంటనే లైసెంచులు మంజూరు చేసి వారికి ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని . ప్రతి సొసైటీకి ఈతా తాటి చెట్ల పెంపకం కోసం 560 జీవో ప్రకారం 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని లేనిచో కొనివ్వాలని, జిల్లాలు ఇప్పటికే సొసైటీలకు మంజూరు చేసిన భూములను వెంటనే చూపించాలని, రియల్ ఎస్టేట్ పేరుతో ఈత తాటి చెట్లు నరికి వేస్తున్న వారిపై నాన్బెల బుల్ కేసులు నమోదు చేయాలని కోరారు.గ్రామాలలో అక్ర మంగా నడుస్తున్న మద్యం బెల్టు షాపులను అరికట్టాలని, కల్లు గీత కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరారు. కల్లుగీత కార్మికసంఘం ఏర్పడి 67ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల చివరి వారంలో 67వ వార్షికోత్సవాల సభ నిర్వహించాలని జిల్లాలోని సొసైటీల అధ్యక్షులు గౌడ సోద రులు వృత్తి శ్రేయోభిలాషులు గీతా కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రసాద్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు కృషా గౌడ్, శ్రీధర్ గౌడ్, శేఖర్ గౌడ్, యాదగౌడ్, సత్యనారాయణ గౌడ్,ఎల్లేష్‌గౌడ్, భానుగౌడ్, నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ బాధితుడికి అప్పగింత



నవతెలంగాణ-వట్‌పల్లి

పోగొట్టుకున్న వివో ఫోనును గుర్తించిన పోలీసులు బాధితునికి శనివారం అందజేశారు. వట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాదీ రాబాద్ గ్రామం చెందిన అలిగా ప్రభాకర్ తండ్రి కిష్టయ్య ఫోనును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధితుడు సెర్ అప్లికేషన్‌లో రిజిస్టర్ చేసుకొని స్థానిక పోలీసులను ఆశ్రయించాడు. ఎస్సై విట్టల్ ఎలాగైనా ఫోను తిరిగి రాబట్టుకునే విధంగా ప్రత్యేక దృష్టితో ప్రతాప్ రైటర్ డాటా ట్రాక్ చేస్తూ 15 రోజులుగా పరిశీలించగా పుల్కల్ మండలంలోని పోచారం గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద ఉన్నట్లు గుర్తించారు. అట్టి ఫోన్‌ను అప్పగించాలని పోలీసులు పది రోజులుగా వ్యక్తికి ఫోన్లో చెప్పారు. ఫోన్ ఎత్తుకెళ్లిన వ్యక్తి మాత్రం పోలీసుల్ని ఎదురు ప్రశ్నిస్తూ సెల్‌ఫోన్ ఇచ్చేందుకు నిరాకరించాడు. దాంతో వట్పల్లి పోలీస్ స్టేషన్ చెందిన పోలీసులు పుల్కల్ మండల పోలీస్ స్టేషన్ కు డేటా పంపిరడంతో పుల్కల్ పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆ గ్రామ సర్పంచ్ ద్వారా హెచ్చరికలు జారీ చేయడంతో తప్పని పరిస్థితిలో ఫోనును ఎత్తుకెళ్లిన వ్యక్తి పుల్కల్ పోలీసులకు అప్పగించాడు. ఇదే ఫోను రెండుసార్లు తప్పిపో యినప్పటికీ రెండుసార్లు కూడా డాటా ట్రక్ చేసి బాధితుడికి రూ.20 వేల విలువగల ఫోన్‌ను తిరిగి అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విట్టల్ రైటర్ ప్రతాప్ పీసీలు ఉన్నారు.

గిరిజన గురుకుల లా కళాశాలలో ఫ్రెషర్స్ డే

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల సంగారెడ్డిలో శనివారం ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ అత్యున్నత ఉత్సాహంగా నిర్వహించారు. కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ చేపట్టిన ఉత్సవానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఎం. సత్యనారాయణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహింపబడుచున్న తెలంగాణా గిరిజన సంక్షేమ గురుకుల లా కళాశాల, విద్యార్థులు క్రమశిక్షణ సమయ పాలన అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంగ్ల భాషా ప్రావీణ్యాన్ని పెంపొందించుకొనుటకు అనువైన విధానాలను సూచించారు. విద్యార్థులలో ఆంగ్లభాషా ప్రావీణ్యాన్ని పెంపొందించే కార్యచరణ అమలు చేయాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. సంగారెడ్డి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. రమేష్ తెలంగాణా రాష్ట్ర నలుమూలలు నుండి వచ్చిన విద్యార్థులు గురుకుల న్యాయ విద్య కళాశాల ద్వారా మంచి భవిష్యత్ ఏర్పరచుకోవాలని, అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. నిరీక్షణ రావు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ కీలకం

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లా పోలీసు పరేడ్ (గ్రౌండ్స్) నందు నూతనంగా నియమించబడిన ఎఆర్ , సివిల్ కానిస్టేబుల్స్ ఫిజికల్ ఫిట్నెస్, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పరేడ్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. 9 నెలల ట్రెనింగ్ అనంతరం పూర్తి స్థాయిలో ఫిట్‌గా ఉన్న వారంతా ఫిట్నెస్ ను కాపాడుకోవాలని సూచించారు. శారీరకంగా మానసికంగా ఫిట్ గా ఉన్నప్పుడే ఎలాంటి విపత్కర పరిస్థితులలోనైనా విధులను సమర్ధవంతంగా నిర్వర్తించగలమన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, ఆపదలో స్టేషన్ కు వచ్చిన వారికి మీ మాటతీరు వారిలో ఒక భరోసాను కల్పించాలని అన్నారు. మీ యొక్క ప్రవర్తన.. ప్రజలలో పోలీస్ యొక్క ఇమేజ్ పెంచే విధంగా ఉండాలని, ప్రతి పనిని పూర్తి నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. వీక్లీ ప్రతిపాదికన నిర్వహిస్తున్న ట్రెనింగ్ కార్యక్రమంలో పోలీస్ శాఖ పని తీరు, వివిధ సెక్షన్స్, వర్టికల్స్ మరియు నూతన చట్టాల గురించి వివరించడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు అన్ని విభాగాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రోజు నిర్వహించే విధులను డైరీలో రాయని సూచించారు. అన్ని రకాల విధుల గురించి అవగాహన కలిగి ఎలాంటి విధుల నైనా సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, యస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఆర్‌ఐలు రామ రావ్, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్స్, ప్లటూన్ ఇంచార్జ్ లు సిబ్బంది ఉన్నారు.

ఘనంగా జనసిస్ స్కూల్ ఐదో వార్షికోత్సవం

- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : మాజీ ఐఏఎస్ అధికారి శైలంద్ర కుమార్ జోషి

నవతెలంగాణ-అమీన్‌పూర్





విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకుంటూ మీ తల్లిదండ్రులకు, మీరు చదువుకున్న పాఠశాలకి మంచి పేరు తీసుకు రావాలని మాజీ ఐఏఎస్ అధికారి శైలంద్ర కుమార్ జోషి అన్నారు. శనివారం అమీన్ పూర్ మున్సిపాలిటీలో పరిధిలోని బీరంగూడ లోని జనసిస్ పాఠశాలలో మొదటి రోజు ఏర్పాటు చేసిన పాఠశాల ఐదవ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా మాజీ ఐఏఎస్ అధికారి శైలంద్ర కుమార్ జోషి, చదువు యాదయ్య పోలీస్ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకి పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎంతో కష్ట పడి చదువుతూ సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు నిరంతరం కష్టపడుతు ఇష్టంగా మీ ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను అర్థం చేసుకోవాలని వారు విద్యార్థులను కోరారు. కేవలం చదుకోవడంతో పాటు ప్రతి విద్యార్థి ఆటలలో కూడ తమ ప్రతిభను కనబర్చాలని కోరారు.ఆ విదంగా విద్యార్థులను వారి తల్లి దండ్రులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థులనుప్రోత్సహించాలని కోరారు. అనంతరం జనసిస్ పాఠశాల చైర్మన్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు బీరంగూడ జనసిస్ పాఠశాల ప్రాంగణంలో ఐదవ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కార్యక్రమం కార్యక్రమానికి విచ్చేసిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకా ంక్షలు అభినందనలు తెలియజేశారు. ఐదవ వార్షికోత్సవం కార్యక్రమంలో బీరంగూడ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఐఏఎస్ అధికారి శైలజ కుమార్ జోషి, చదువు యాదయ్య పోలీస్ ఆఫీసర్ లను చైర్మన్ జైపాల్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసిస్ పాఠశాలల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, పాఠశాల ఉపధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాలొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ-జోగిపేట

ప్రైవేట్ స్కూల్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శనివారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు జిల్లా విద్యాధికారి బి. వెంకటేశ్వరులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆట పోటీలతోపాటు చదువు ఎంతో ముఖ్యమన్నారు. శరీర దారుఢ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బండి కృష్ణ, జోగిపేట ఎస్సై పాండు , పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఏ. మానయ్య, టిఆర్ఎస్ ఎంఎ జిల్లా అధ్యక్షులు వెంకటేశం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ నరేష్, అసోసియేషన్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, సెక్రటరీ దాసరి నాగేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ ర్యూస్ ఫాదర్ జాయింట్ సేక్రెటరీ హెచ్. రామకృష్ణ, సాయి కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు, కోశాధికారి వెంకటేశం, పిడి. వి. బి. శ్రీనివాస్ అన్ని ప్రైవేట్ స్కూల్స్ పీఈటీ లు కరెస్పాండంట్స్ ప్రిన్సిపాల్స్ విద్యార్థులు పాల్గున్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-రాయికోడ్

ఆందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రం రాయికోడ్‌లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవేళ్ళ విఠల్ కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ చైర్మన్ హన్మంతు, వీరభద్రేశ్వర టెంపుల్ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్, మండల ఉపాధ్యకులు మల్లేశ్ యాదవ్, వరం కమిటీ మాజీ చైర్మన్ తుకారాం,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మారుతి, పార్టీ కార్యదర్శి శంకర్, బీ ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు నాజీం పటేల్, మండల యూత్ అధ్యక్షులు అంజి ముదిరాజ్, సీనియర్ నాయకులు గంప చంద్రశేఖర్, కాశీ బస్వరాజ్ పాటిల్, రవీందర్ , మండల యువ నాయకులు మల్లు పాటిల్, తమ్మలి రాజు ముదిరాజ్, మల్లేశం,వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు, యంపిటిసి పాల్గొన్నారు.



యువనేత సాగర్ షెట్కార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణాఖేడ్ మున్సిపల్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో యువనేత సాగర్ షేట్కార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, కేక్ కాట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావు పటేల్, మనూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్,మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ షెట్ పాల్గొన్నారు.

ఏడుపాయలలో పోలీస్ అవుట్ పోస్టు

జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్

నవతెలంగాణ-పాపన్నపేట



ఏడుపాయలలో ప్రమాదాల నివారణకు అవుట్ పోస్టును మళ్లీ పునరుద్ధరిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ప్రఖ్యాతి గాంచిన ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో శనివారం ఎస్పీ ఉదయ్ కుమార్ అవుట్ పోస్టును పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నీటి ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. అప్పటి నుంచి ప్రమాదాల సంఖ్యను చాలా వరకు నివారించ గలిగామన్నారు. ఈ నేపథ్యంలో అవుట్ పోస్టను మళ్ళీ పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఒక ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు మహిళా కానిస్టేబులతో పాటు ఇరువురు పోలీసులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్, కొల్చారం ఎస్ఐ గౌస్, ఏడుపాయల ఈవో చంద్రశేఖర్ తదితరులున్నారు.

6638.8 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



మనోహరాబాద్ మండలం దండుపల్లి వద్ద పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో 6638.8 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దండుపల్లి వద్ద ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయినందున కేంద్రాన్ని మూసివేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రంలో మొత్తం 16,597 బస్తాలలో 6638.8 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జ్ రమేష్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

తపస్ రాష్ట్ర కార్యదర్శి పబ్బతి శ్రీనాకర్ రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్

ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వెంటనే పెండింగ్ మెడికల్ జీపీఎఫ్ బిల్లులను విడుదల చేయాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి పబ్బతి శ్రీనాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం తూప్రాన్ మండల కేంద్రంలోని నలంద డిగ్రీ కాలేజీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పెండింగ్‌లో ఉన్న మెడికల్ జీపీఎఫ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ పెండింగ్ డిఏలను ప్రకటించాలని, పిఆర్‌సిని ప్రకటించి, వెంటనే అమలు చేయాలని డిమాండ్‌తో డిసెంబర్ 17న ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలలో ఖాళీ అయిన స్థానాలను ప్రమోషన్ల ద్వారా నింపాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులను





బోధనేతర పనులకు ఉపయోగించొద్దని, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకులాలలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తపస్ రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్, తపస్ మహిళా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు స్వరూప రాణి, సుజాత, తూప్రాన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాను ప్రసాద్, సంతోష్ తపస్ జిల్లా నాయకులు రవీందర్, చక్రవర్తి, వేణు, సుమతి, సంజీవ్, శ్రీకాంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్, రాజేశ్వర్, మెట్టు శేఖర్, లక్ష్మీనారాయణ, మల్లేష్, ప్రసాద్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్, నాగిరెడ్డి, కృష్ణ మూర్తి, ఆంజనేయులు, తులసిరామ్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిద్దు, ఉమ్లా నాయక్, నర్సింలు , నాగిరెడ్డి, ప్రభాకర్, చంద్రయ్య, పోచయ్య, స్వామి, శ్రీనివాస్, కృష్ణ, దుర్గ ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలు

- తక్షణమే కార్పొరేట్ విద్యా సంస్థలపై విజిలెన్స్ దాడులు జరపాలి
- రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్

నవతెలంగాణ-మెదక్ టౌన్



ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న కార్పొరేటర్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఈఓ కార్యలయం ఇన్చార్జికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకున్నా ఇంటర్ అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రాష్ట్రంలో ఫీజులు వేధింపులు, ర్యాంకులు, మార్కుల కోసం తీవ్ర ఒత్తిడి కలిగించడం ఉదయం నుంచి రాత్రి వరకు చదువులు రివిజన్ పేరుతో ఒత్తిడి పెంచి మార్కెట్ మాయజాలం కోసం కోట్ల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే హైలెవెల్ కమిటీని ఏర్పాటు చేసి అనుమతులు లేకున్న నడుస్తున్న క్యాంపస్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్ పద్ధతిలో ప్రభుత్వం అనుమతి లేకుండా హాస్టల్స్ పెట్టి లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఫీజులపై తక్షణమే ఐటి దాడులు చేయాలన్నారు. విద్యార్థుల సమస్యలపై ఎక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు కార్తీక్, అజయ్ పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై టివిఏసి జేఏసీ పోరాటం



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లా టివిఏసి జేఏసీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలోని అన్ని సెక్షన్ ఇంచార్జీలతో సమావేశం నిర్వహించారు. ఆర్టిజన్ కార్మికుల అందరికీ కన్వర్షన్ సాధన కోసం రాష్ట్ర టివిఏసి జేఏసీ నుంచి వచ్చే పిలుపులో భాగంగా ప్రతి కార్మికుడు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అందరు ఆర్టిజన్ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సెక్షన్లలో ఉన్న ప్రతి ఆర్టిజన్ కార్మికునికి కన్వర్షన్ సాధించే విధంగా తెలియపరచి ముందుకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా టివిఏసి జేఏసీ చైర్మన్ స్వామి, కన్వీనర్ దుర్గేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ సురేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ నాగరాజు, నర్సింగరావు, మహ్మద్ ఫసి, ప్రదీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మాక్ పోలింగ్

నవతెలంగాణ-మనోహరాబాద్

మనోహరాబాద్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలింగ్ పైన అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎన్నికల్లో ఎలా పాల్గొనాలనే దానిపై వారికి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఎన్నికలో పాల్గొన్న విద్యార్థులు నామినేషన్ ప్రక్రియలో పాల్గొనగా ఎన్నికలలో పాల్గొన్న అభ్యర్థులకు వివిధ గుర్తులు కేటాయించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎన్నికలు జరిగాయి. అభ్యర్థులుగా 10వ తరగతి విద్యార్థులు అక్షయ, వైష్ణవి, విష్ణువర్ధన్, వేణు, మధు గురుదాస్‌లు పాల్గొన్నారు. మధ్యాహ్న సమయంలో పోలైన ఓట్లను లెక్కించగా కే . అక్షయ అత్యధిక మెజారిటీతో





గెలుపొందారు. కార్యక్రమా నికి మనోహరాబాద్ తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీ డీవో వెంకటేశ్వర్లు వీక్షించి విద్యార్థులకు అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ హెచ్ఎం కృపాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ మాక్ పోలింగ్‌లో ఓటింగ్ సరళి అంతా కూడా పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నరసింగరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ మాక్ పోలింగ్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వరి ధాన్యం బస్తాలు ఎత్తుకెళ్లిన దొంగలు

చౌటకూర్-నవతెలంగాణ



చౌటకూర్ మండలంలోని సరాపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి 11 గంటల తర్వాత నేషనల్ హైవే 161 రహదారి పక్కన సర్వీస్ రోడ్‌లో ఆరబోసిన వరి ధాన్యం బస్తాలను గుర్తు తెల్వని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. రహదారి వెంట ఉన్న సర్వీస్ రోడ్డులో రైతులు ధాన్యం అక్కడే ఆరబోసి, ధాన్యం బస్తాలు కూడా అక్కడే ఉంచి వాటిపైన తార్పాలిన్లు కప్పి వెళ్లారు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఆటో తీసుకొచ్చి ధాన్యం బస్తాలతో పాటు టాపర్‌ను తీసుకెళ్లారని రైతు గోవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఉన్న సర్వీస్ రోడ్డు పక్కన ఇండ్లు ఉండడంతో బైకులు ఇంటి ముందు ఉంచగా బైక్ బ్యాటరీలు, పెట్రోలు, బోరు మోటర్ వద్ద గల కేబుల్ వైర్లతో పాటు బైకులు ఎత్తుకెళ్లడం జరుగుతుందని రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించాలని కష్టపడి పండించిన పంట దొంగల పాలు అవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గ్రామానికి చెందిన రైతులు, యువకులు పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్‌కు ఫిర్యాదు చేయగా గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుతో రాత్రిపూట పెట్రోల్ నిర్వహిస్తామని ఎస్ఐ తెలిపారు.

సేవలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-టేక్మాల్



సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఫిబ్రవరి 15వ తేదిన సెలవు దినంగా ప్రకటించాలని బంజారా సేవాలాల్ సంఘం నాయకులు కోరారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంజారా సేవాలాల్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ , మెదక్ జిల్లా ఉమ్మడి బంజారా సేవాలాల్ సంఘ సమాచార కార్యదర్శి రాజు నాయక్‌లు మాట్లాడారు. సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జన్మించి జయంతిని పురస్కరించుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఫిబ్రవరి 15వ తేదిన సెలవు దినంగా ప్రకటించాలన్నారు. గోల్కొండ కోటలో ఉన్న తొమ్మిదో దర్వాజా పేరు బంజారా దర్వాజా అని పిలువబడే ఆ దర్వాజా సేవలాల్ మహారాజ్ చేసిన కృషి ఫలితమే సేవాలాల్ మహారాజ్ తన జాతి ధర్మం కోసం జీవితాన్ని అంకితం చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున గిరిజన లంబాడా నాయకులంతా ఉద్యమాలు నిర్వహించి సెలవు దినం కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన లంబాడా నాయకులు రవీందర్ నాయక్, లక్ష్మణ్ చౌహన్, రెడ్య నాయక్, లంబాడా గిరిజన సంఘం ఉపాధ్యక్షులు సురేష్, విట్టల్ నాయక్, సురేష్ నాయక్, దాసు నాయక్, ఉన్నారు.

అక్రమ ఇసుక డంపులను వేలం వేసిన తహశీల్దార్

వేలంపాటతో రూ.1.74 లక్షల ఆదాయం

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని బండ పోతుగల్ గ్రామంలో మంజీరా నది నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసి గ్రామ సమీపంలో పెద్ద మొత్తంలో నిలువ చేశారు. నర్సాపూర్ ఆర్డీవో ఆదేశాలతో చిలిపిచెడ్ తహసిల్దార్ ముసాదిక్ ఆధ్వర్యంలో శనివారం బండపోతగల్ గ్రామపంచాయతీ ఆవరణంలో స్థానిక పోలీసుల బందోబస్తు నడుమ ఇసుక డంపింగ్ 6 కుప్పలను వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో 6 ఇసుక డంపు కుప్పలకు రూ.1.74లక్షలు వచ్చిందని, ఈ డబ్బులు తహశీల్దార్ పేరుమీద సోమవారం సాయంత్రం వరకు డిడి ఇవ్వాలని తహశీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ ముసాదిక్ మాట్లాడుతూ.. విశ్వసియనీయ సమాచారం మేరకు బండ పోతుగల్ గ్రామ సమీపంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను ఈ నెల నాలుగో తేదీన సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. కాగా ఆర్డిఓ ఆదేశాల మేరకు శనివారం ఇసుక డంపులకు వేలం పాట వేయగా, వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ డిఎఓ సహదేవ్, చిలిపిచెడ్ ఎస్సై నర్సింలు, డిప్యూటీ తహశీల్దార్ సింధుజ, ఆర్ఐ సునీల్ సింగ్ చౌహన్, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనం

బాధితులకు అప్పగించిన ఎస్ఐ

నవతెలంగాణ-నార్సింగి



సెల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు ఫోన్లను వెతికి తిరిగి అప్పగించారు. ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజుల క్రితం పట్టణ కేంద్రానికి చెందిన విజయ్ గుప్తా కామారెడ్డి వెళ్లినప్పుడు తన సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. అలాగే దండు రాజేష్ ఇటీవల నిజామాబాద్ వెళ్ళినప్పుడు అతని సెల్ ఫోన్ పోయింది. తమ ఫోన్లు పోయిన విషయమై విజయ్, రాజేష్‌లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సెల్ ఫోన్‌లను ట్రేస్ చేసి నిజామాబాద్, కామారెడ్డి లలో ఉన్నట్లు గుర్తించి, అక్కడి పోలీసుల సహాయంతో స్వాధీన పరచుకుని బాధితులకు తిరిగి అప్పగించారు. పోయాయని అనుకున్న సెల్ ఫోన్లను తిరిగి అందుకున్న విజయ్, రాజేష్‌లు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అహ్మద్ మాట్లాడుతూ తమ వస్తువుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సెల్ ఫోన్లు చోరీకి గురైనా, పోగొట్టుకున్నా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, తాము అత్యాధునిక సాంకేతికతతో వెతికి పట్టుకొని అప్పగిస్తామన్నారు. ఇటీవల ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డబ్బులు ఎవరికి ఊరికే రావని అన్నారు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులలో మోసాలకు పాల్పడుతున్నారని, ఏ బ్యాంక్ వారు ఫోన్లో వివరాలు సేకరించరు అన్న విషయాన్ని గమనించాలని, ఎలాంటి ఓటీపీలు ఇవ్వరాదన్నారు. ఒక వేళ సైబర్ మోసాలకు గురైతే 1930 నెంబరుపై తక్షణమే ఫిర్యాదు చేయాలని, పోగొట్టుకున్న డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు..

విజయోత్సవాలలో భాగంగా క్రీడలు

నవతెలంగాణ-మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విజయోత్సవాలు సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో ఉండే యువకులకు సిఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మనోహరాబాద్ తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు మండల కేంద్రంలో గల జేఎంజె పాఠశాల ఆవరణలో ఈ నెల 10, 11, 12 తేదీలలో జరుగుతాయని మంజుల తెలిపారు. సీఎం కప్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు పూర్తి వివరాల కోసం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలను సంప్రదించాలని సూచించారు.

జోగిపేట బాలికల ఉన్నత పాఠశాలలోడీఈఓ తనిఖీలు

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించేలా కష్టపడి చదవాలని ఆయన సూచించారు. విద్యార్థినులకు తగిన సూచనలు చేసి, తరగతులు జరుగుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఈఓ కృష్ణ , కాంప్లెక్స్ హెచ్ఎం నరేష్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రజిత లీల ఉన్నారు.

మాజీద్ తల్లి అంత్యక్రియల్లో పాల్గొన్న తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్



మాజీద్ తల్లి మృతి బాధాకరమని టీఎస్ ఐడీసీ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలో ఆర్యనగర్‌కు చెందిన ఈద్గా కమిటీ సదర్ మాజీద్ మాతృమూర్తి మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం స్థానిక ఈదుగా మైదానంలో ఏర్పాటుచేసిన అంతక్రియల్లో పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ కుతుబుద్దీన్, నసీర్, రాములు యాదవ్, జహంగీర్ ,అక్బర్, ఖై రాత్ అలీ, యూసఫ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో పోలింగ్ కేంద్రాలకు లీస్టుల ప్రచురణ



నవతెలంగాణ-జహీరాబాద్

మండల ప్రజా పరిషత్తు జహీరాబాద్ నోటీసు బోర్డు నందు 22 గ్రామ పంచాయతీల ఓటరు లీస్ట్ ముసాయిదా ప్రచురణ చేయడం జరిగిందని ఎంపీఓ వీరేశం తెలిపారు. శనివారం జహీరాబాద్ మండలంలోని గ్రామపంచాయతీ అన్నింటిలో కూడా లీసులను ప్రచురించడం జరిగిందని అన్నారు ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు కానీ ఉంటే వెంటనే ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలానికి చెందిన ఎం ప్రవళిక అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె చికిత్స కోసం ప్రభుత్వం నుంచి మంజూరు ఆయన రెండు లక్షల ఎల్ఓసి పత్రాన్ని శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే సునీత రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి బాధితులకు అందజేశారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, నాయకుడు సత్యం గౌడ్, యాద గౌడ్, చింత స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన ముద్ రాజ్ సంఘం

అధ్యక్షులు గంగి రాజేందర్



నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని కాద్లూర్ గ్రామంలో బుడ్డ బాగి మొగులయ్య అకాల మరణం చెందారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గంగి రాజేందర్ స్పందించి మృతుని కుటుంబానికి రూ.11వేల ఆర్థిక సాయం అందించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగి రాజేందర్ గ్రామంలో ఏ సమస్య తలెత్తినా తానున్నానంటూ, మంచి పనులు చేస్తూ ముందుకు వెళుతున్నందుకు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుడ్డ బాగి రాజు, బక్క యాదయ్య, మారియారి ఎల్లయ్య, లక్ష్మయ్య, పాల్గొన్నారు

చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ఒక వరం



నవతెలంగాణ -పాపన్నపేట

ఓపెన్ స్కూల్ వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆయన శనివారం మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్ వరం లాంటిదన్నారు. చదువు మధ్యలో మానేసిన వారు ఓపెన్ స్కూల్ వల్ల పదో తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి ఉన్నత స్థాయికి ఏదిగే అవకాశం ఉందన్నారు. ఓపెన్ సర్టిఫికెట్లకు రెగ్యులర్ సర్టిఫికెట్లతో సమానమైన విలువ ఉంటుందని ఆయన వెల్లడించారు. ఓపెన్ స్కూల్లో జాయిన్ కావడానికి ఈ నెల 11 వరకు అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు ఆయన వెంట ఓపెన్ స్కూల్ పాపన్నపేట అసిస్టెంట్ కోఆర్డినేటర్ రియాజ్ అహ్మద్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ఆగం చేస్తున్న సీఎం

మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

నవతెలంగాణ-పాపన్నపేట



నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతికైన తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగమాగం చేస్తున్నాడని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి అన్నారు. నీచమైన బుద్ధిని ప్రదర్శిస్తున్నారన్నారు. ఏకంగా తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడమంటే అది నిజంగా తెలంగాణ అమరవీరులకు తెలంగాణ ఉద్యమకారులకు జరిగిన తీవ్రమైన అవమానమేనని భావిస్తున్నామన్నారు. ఇలాంటి చిల్లర చేష్టలతో రాష్ట్రాన్ని పాలిస్తే తెలంగాణ చరిత్రలో రేవంత్ రెడ్డి హీనమైన ముఖ్యమంత్రిగా నిలిచిపోతారన్నారు. ఏది ఏమైనప్పటికీ రాబోయే నాలుగేండ్ల తర్వాత మళ్ళీ బీఆర్ఎస్ పప్రభుత్వం రావడం ఖాయమన్నారు. అప్పుడు మన తెలంగాణ తల్లి విగ్రహాన్ని అంగరంగ వైభవంగా మళ్లీ ప్రతిష్టించుకోవాలన్నారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

గంగిరెడ్డుల గూడెంలో వెలుగులోకి వచ్చిన బాల్య వివాహం



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండలం పరిధిలోని సోమక్కపేట్ గ్రామ పంచాయతీ పరిధిలో గంగిరెడ్డులగూడలో మెదక్ ఐసిపిఎస్ సిబ్బంది నాగరాజు, శ్రీనివాస్ చిలిపిచెడ్ మండలం ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషిమాతలు గంగిరెడ్డుల గూడంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. గంగిరెడ్డుల గూడెంకు చెందిన అమ్మాయి పెళ్లికి నాలుగు నెలలు తక్కువ ఉన్నందున అమ్మాయి తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చి బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే నష్టాల గురించి తెలియజేసి, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అమ్మాయికి వయసు నిండిన తర్వాతనే పెళ్లి చేస్తామని తల్లిదండ్రులతో ఒప్పంద పత్రం రాయించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిలిపిచెడ్ ఎస్సై నర్సింలు, ఆర్ఐ సునీల్ సింగ్ చౌహన్, హెల్ప్ లైన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన కట్ట ప్రభాకర్ రామాయంపేట మండల నమస్తే తెలంగాణ రిపోర్టర్ తల్లి లక్ష్మి శుక్రవారం రాత్రి 11 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని ఓదార్చారు. మాజీ ఎంపీపీ బిజ్జా సంపత్, మాజీ జెడ్పిటిసి విజయలక్ష్మి, సంఘు స్వామి, శ్రీనివాస్, తది తరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
ఆదివారం | 08 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరగాలి

-జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఎంపీడీఓలు, ఎంపిఓలు, మున్సిపల్ కమిషనర్‌లతో ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ యాప్ రూపొందించిదని, ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల కొరకు అర్హులైన లబ్ధిదారుల వివరాలను మొబైల్ యాప్ ద్వారా సర్వేయర్లు నమోదు చేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా వివరాల నమోదు జరగాలన్నారు. సర్వే ప్రక్రియను ప్రారంభించి 15 రోజుల్లోగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకి దేవి, జడ్పీసీఈఓ రమేష్, 2 బీహెచ్‌కే నోడల్ అధికారి శ్యాం ప్రసాద్, పాల్గొన్నారు.

కోహెడలో ఆటో డ్రైవర్లల సమ్మె



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో శ్రీ సాయి బాబ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు మండల ఆటోడ్రైవర్‌లు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ ప్రాంగణంలోని ఆటోల అడ్డా వద్ద ఆటోలతో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ మండల అధ్యక్షులు ముంజ రమేష్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో తాము ఉపాధి కోల్పోయామని, ఆటో డ్రైవర్‌లకు నెలకు రూ.12 వేలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో బంద్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛందంగా తాము బంద్‌లో పాల్గొంటున్నామన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఆటోడ్రైవర్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి బాబు, ఆటో యూనియన్ డ్రైవర్‌లు పోతిరెడ్డి సదానందం, పాల్గొన్నారు

ప్రజావాణి మంగళవారానికి వాయిదా

-జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

డిసెంబర్ 9న సోమవారం వ్యవసాయ, ఉద్యాన శాఖలకు చెందిన క్రిషికల్ప, "అగ్రిసినర్జీ 2024" కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నందున కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మంగళవారంకు వాయిదా వేసినట్టు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి మంగళవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి సమస్యల పరిష్కారానికి అర్జీలు పెట్టుకోవాలని జిల్లా ప్రజలను ఆయన ప్రకటనలో కోరారు.

దుబ్బాక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

- రెవిన్యూ డివిజన్ సాధనకు సీపీఐఎం పోరాటం
- ఈ ప్రాంత ఎమ్మెల్యే, ఎంపీ కృషి చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి




నవతెలంగాణ-దుబ్బాక

ప్రజా అవసరాల దృష్ట్యా గత ఏడేళ్లుగా దుబ్బాక ప్రజల ప్రధాన డిమాండ్ అయిన దుబ్బాకను రెవిన్యూ డివిజన్‌గా వెంటనే ఏర్పాటు చేయాలని, శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టేలా ఈ ప్రాంత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ మాధవనేని రఘునందన్‌రావులు కృషి చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. దుబ్బాక రెవెన్యూ డివిజన్ సాధన కోసం సీపీఐ(ఎం) అహర్నిశలు కృషి చేస్తుందని, అందుకు కావాల్సిన సహకారాల్ని అందిస్తుందని స్పష్టం చేశారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి "దుబ్బాక రెవెన్యూ డివిజన్" ఏర్పాటు కోసం ఉద్యమ పోరాటానికి పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుబ్బాక ప్రజల అవసరాల నిమిత్తం, రెవిన్యూ డివిజన్‌గా వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని, ప్రజలకు సౌకర్యాలు మెరుగు కావాలన్నా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు తప్పనిసరిగా అవసరంగా ఉన్నదని తెలిపారు. ప్రజలు పోరాటాలు నిర్వహిస్తున్న సందర్భాలలో, ఎన్నికల సందర్భంగా గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తామని, ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని, కానీ ఏడాది గడుస్తున్నా దీన్నిపై కనీసం ఎక్కడ కూడా మాట్లాడుతున్న సందర్భం లేదని విమర్శించారు. దుబ్బాక ప్రాంతం అన్ని మండలాలు కలిపి 2 లక్షల వరకు జనాభా ఉన్నదని, ఈ జనాభా రీత్యా దుబ్బాక ప్రాంతం రెవిన్యూ డివిజన్ కోసం ప్రభుత్వం తప్పకుండా పనిచేయాలని డిమాండ్ చేశారు.ఈ రెవెన్యూ డివిజన్ సాధన కోసం సీపీఐఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని, సాధించేవరకు సీపీఐఎం పోరాడుతుందని నొక్కి చెప్పారు. ఈ పోరాటంలో రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.గోపాలస్వామి, జీ.భాస్కర్, దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన, దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్, అక్బర్ పేట భూంపల్లి మండల కార్యదర్శి ఎల్లయ్య, నాయకులు ఎండీ సాదీక్, ఎండీ.సాజీద్, కనకయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మల్లికార్జున్, మెరుగు రాజు, ఎల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లా కోసం ప్రతీ ఒక్కరూ సహకరించాలి


-సిద్దిపేట సీపీ.డాక్టర్ బీ.అనురాధ



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

డ్రగ్స్ రహిత జిల్లా కోసం ప్రతీ ఒక్కరూ సహకరించాలని, జిల్లాలో మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు సిద్దిపేట సీపీ.డాక్టర్ బి.అనురాధ తెలిపారు. శనివారం ప్రజాపాలన విజయోత్స వాల్లో భాగంగా సీపీ ఆఫీస్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి, జనవరి నుంచి ఇప్పటివరకు రికవరీ చేసిన ప్రాపర్టీ కేసులు, ప్రజలకు అందించిన సేవల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. సీపీ ఆఫీస్‌లో ఉన్న సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ రూమ్‌లో ఉన్న సీసీ కెమెరాలను వాటి వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ అంజయ్య, సీఐలు ఉపేందర్, విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, విష్ణు ప్రసాద్, రాజేష్, కార్తీక్ పాల్గొన్నారు.

అయ్యప్ప సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో అయ్యప్ప సేవా సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఖమ్మం రమేష్, ఉపాధ్యాక్షునిగా మంద వెంకటం"మణ, ప్రధాన కార్యదర్శిగా కొండబత్తిని సతీష్, కార్యదర్శిగా అమ్ముల ఉపేందర్, కోశాధికారిగా వడ్డెపల్లి ప్రశాంత్‌లు నియామితులయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండల కేంద్రంలో అనువైన స్థల సేకరణ చేసి అయ్యప్ప ఆలయ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కల హరీష్, మురళీకృష్ణ, శ్రీనివాస్, నరేష్, రవి, తిరుపతి, ప్రసాద్, పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద బోయిని పోచయ్య (48) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు, జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పెద్ద బోయిని ఎల్లం, నారని మాదరి చెక్కలి, నర్సింలు మహేష్ , తదితరులున్నారు.

ఘనంగా మాజీ ఎంపీ జన్మదినం



నవతెలంగాణ-మర్కుక్

మాజీ రాజసభ సభ్యులు (గ్రీన్ ఇండియా పౌండర్) జోగినిపల్లి సంతోష్‌రావు జన్మదినం సందర్భంగా శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెప్యాల రాజేశ్వర్ రావు (రాజురావు) ఆధ్వర్యంలో అక్కారం గోదాం ఆవరణలో మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంద్ర శ్రీకాంత్ హమాలీ అధ్యక్షులు ఎం. చంద్రం, యాదగిరి, తదితరులున్నారు.


రాష్ట్రస్థాయి పోటీలకు దూల్మిట్ట విద్యార్థి



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు దూల్మిట్ట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఓంకార్, ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి, శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా సాఫ్ట్ బాల్ అండర్ 17 బాలుల క్రీడల్లో ఓంకార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల7 నుండి 9 వరకు జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ఓంకార్, పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

నూతన అంగన్వాడీ కేంద్రం కొరకు అప్లికేషన్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 , 17 వార్డుల భాగమైన శివాలయం ఆఫీసర్స్ కాలనీ పరిధిలో నూతన అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కాలనీవాసులు శనివా రం చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సీడీపీకి కేతోజి వినోద్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సెంటర్లలో పేరు నమోదు చేసుకునేటప్పుడు తమ పరిధిలోనికి రాదన్నారు. తమ పరిధిలోనికి రాదూ అని చెప్పడంతో పేరు ఎక్కడ నమోదు చేయించుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. నూతన అంగన్వాడీ పెట్టడానికి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయి. కావున వెంటనే నూతన అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రదర్శన




నవతెలంగాణ -నంగునూరు

ఓటర్ల జాబితాను శనివారం నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు ఓటరు లిస్టు డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ మజహర్, సిబ్బంది తదితరులు హాజరైనారు.

విజేతలైన దివ్యాంగులకు బహుమతులు ప్రధానం


-మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన దివ్యాంగుల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశామని రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి ఏ.సత్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు క్రీడా పోటీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలివితేటలకు, విజ్ఞానానికి శరీరముతో పనిలేదని జ్ఞానం ఎవరు సొత్తు కాదన్నారు. ప్రపంచంలో ఎంతో మంది దివ్యాంగుల శాస్త్రవేత్తలు మేధావులు ఎన్నో విజయాలు సాధించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న లారీ యజమానికి జరిమాన



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ శివారులో రాజీవ్ రహదారిపై వాహనాల తనిఖీలో నిబంధనలు అతిక్రమించి అధిక బరువుతో ఇసుకను తరలిస్తున్న లారీని శనివారం పోలీసులు పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషనుకు తరలించారు. మానకొండూర్ మండలం ఊటూర్ ఇసుక క్వారీ నుంచి ఇసుక తరలిస్తున్న లారీకి జరిమాన విధించినట్టు ఎస్ఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.

అట్రాసిటి కేసులకు 41 సీఆర్పీసీని వర్తింపచెయవద్దు

- జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మెన్‌కు డీబీఎఫ్ విన్నపం




నవతెలంగాణ-గజ్వేల్

ఎస్సీ,ఎస్టిల ప్రత్యేక రక్షణ చట్టమైన ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989, సవరణల చట్టం (2015) కేసుల్లో 41 సీఆర్పీసీని వర్తింపచేయవద్దని, ఎస్సీ ఎస్టీల పై అత్యాచారాలకు, దాడులకు పాల్పడుతున్న నిందితులకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసుల్లో పోలీసులు స్టేషను బెయిల్ ఇవ్వవదవద్దని జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మెన్ అంతర్ సింగ్ ఆర్యకు దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) శనివారం విన్నవించింది. డీబీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పనల బృందం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు పై చర్చించారు. 41 సీఆర్పీసీ పేరుతో నిందితులకు స్టేషను బెయిల్ ఇవ్వకుండా చర్యలు చెపడుతామని హామి ఇచ్చినట్లు తెలిపారు. నిందితులకు స్టేషను బెయిల్ ఇవ్వడం ఎస్సీ ఎస్టీ ల ప్రత్యేక చట్టం స్ఫూర్తి ని నీరు గార్చడమే నన్నారు. సక్రమంగాఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు చేయాలని అయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని జాతీయ కేంద్ర సామాజిక న్యాయ మంత్రి ,జాతీయ ఎస్సీ, ఎస్టి కమిషన్ ను కొరామని శంకర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమం చెపడుతామని హెచ్చరించారు.

ఏడాదిలో ఒక్క రూపాయి ఇవ్వలే

- దుబ్బాక పై వివక్ష ఎందుకు.?



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దుబ్బాక నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని దీంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి ధ్వజమెత్తారు. శనివారం దుబ్బాకలో విలేకరులతో ఇల్లందుల శ్రీనివాస్‌తో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల అన్ని వర్గాల ప్రజలు చీత్కరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సర్కార్ హయాంలో అభివృద్ధి పనుల కోసం దుబ్బాక నియోజకవర్గానికి మంజూరైన రూ.400 కోట్లు, మున్సిపాలిటీకి మంజూరైన రూ.17 కోట్లను జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ సీఎం నియోజకవర్గమైన కొడంగల్‌కు తరలించారని ఆరోపించారు. దుబ్బాక అభివృద్ధి కోసం చెరుకు శ్రీనివాస్ రెడ్డి వెంటనే ఆ నిధులను వెనక్కి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దేవుని లలిత, బత్తుల స్వామి, దివిటి కనకయ్య, ఆస యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు రొట్టె రాజమౌళి, గన్నె భూమిరెడ్డి, అధికం బాలకిషన్ గౌడ్, పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం ఉదయం శానిటేషన్ సిబ్బంది కార్యాలం ముందు తమ సమస్యలు పరిష్కారించాలని ఆందోళన చేపట్టారు. వారితో రాజమౌళి చర్చించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం శానిటేషన్ సిబ్బంది జీతాలు చెల్లించాలని ఆయన కోరారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారానికి అధికారులు సహకరించాలని కోరారు. శానిటేషన్ ఆపిర్ విధానాన్ని ఆన్లైన్ ద్వారా కఠినతలం చేయడంలో సిబ్బంది జీతభ త్యాలపై కొంత ఇబ్బంది ఏర్పడిందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని కార్మికులకు చైర్మెన్ నచ్చ చెప్పారు. దీంతో కార్మికులు తిరిగి వీధిలోకి వెళ్లారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ రవీందర్ ఉన్నారు.

ఆందోళనకు సీఐటీయూ సంఘీభావం

ఇదిలా ఉండగా కార్మికులు ఆందోళన చేస్తున్నారని తెలుసుకొని సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మున్సిపల్ కార్యాలయం చేరుకొని కార్మికుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

గొర్రెల, మేకల పెంపకదారుల ధర్నాను జయప్రదం చేయాలి


- గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం ధర్నాను జయప్రదం చేయాలని గొర్రెల ,మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి పిలుపునిచ్చారు. శనివారం మద్దూరు మండల కేంద్రంలో జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో యాదగిరి పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే రెండో విడత గొర్రెల కోసం రాష్ట్రంలో వేలాది మంది పెంపకం దారులు 43,750 డీడీలు తీసి రెండున్నర ఏండ్లు గడుస్తున్నప్పటికీ గొర్రెలు ఇవ్వకుండా డీడీలు వాపసు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం జీవాలకు సరైన వ్యాక్సిన్లు ఇవ్వక పోవడం వల్ల మృత్యువాత పడుతున్నాయని, ప్రమాదవ శాత్తు చనిపోయిన పెంపకం దారులకు ఎక్స్‌గ్రేషన్ చెల్లించాలని 50 ఏండ్లు నిండిన పెంపకందారులందరికీ పెన్షన్ ఇవ్వాలని కోరుతూ డిసెంబరు 12న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు వేలాదిమంది గొల్ల కురుమలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ల మల్ల య్య, ఇరుమాల్ల మల్లయ్య, ఐలయ్య,నంగి కొముర"య్య, ఇరుమాల్ల బీరయ్యా, సూర్ణ శ్రీను పాల్గొన్నారు.

ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు




నవతెలంగాణ-అక్కన్నపేట

రాష్ట్రంలో ప్రజాపాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల కేసీఆర్ పాలనలో పేదలకు కనీసం ఇండ్లు నిర్మించి ఇవ్వలేని అసమర్ధ పాలన సాగిందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు గతంలో మాదిరిగా, నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే బాధ్యత ప్రజాపాలన ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రతిపక్షాలు చెప్పే కల్లిబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకులు పెద్ది ప్రవీణ్, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బైకనీ శ్రీనివాస్, త్రిమూర్తి, రవి నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాంద్రాల దాము, నాయకులు చింతల మల్లారెడ్డి, గంపల శ్రీనివాస్, పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- ఘనంగా వెరిటాస్ సైనిక్ స్కూల్‌లో ఇగ్నైట్ క్లబ్ ఎక్స్‌పో
- పాఠశాల డైరెక్టర్ శ్రీకర్



నవతెలంగాణ-ములుగు

ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప శిఖరాలకు ఎదగాలని పాఠశాల డైరెక్టర్ శ్రీకర్, ప్రిన్సిపాల్ వినోద్ బంగా విద్యార్థులకు సుంచించారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మక్కపల్లిలో గల వెరిటాస్ సైనిక్ స్కూల్లో సాటర్డే ఇగ్నైట్ క్లబ్ ఎక్స్‌పో, సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో దాదాపు 70 ప్రయోగాత్మక స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాల్లో గల పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఎగ్జిబిషన్‌ను సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం యొక్క ఆకర్షణలు గ్రామీణ సంస్కృతి నృత్య రీతులు, గ్లోబల్ వార్మింగ్, వ్యవసాయంలో బిందు సేద్యం అవగాహన, వ్యర్థ జలాల రీసైక్లింగ్, ఐదు తరాల కంప్యూటర్ విశ్లేషణ అందరిని ఆకర్షించాయి. అదేవిధంగా కంప్యూటర్ ప్రదర్శనతో తయారు చేయబడిన తోలు బొమ్మలు, పైన పేర్కొన్న కార్యకలాపాలు గణితం, ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమా న్ని ఇంత గొప్పగా విజయవంతం చేసేందుకు విద్యార్థులు, ఉపాధ్యా యులు కృషి గర్వించదగ్గదని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మానస చౌదరి, ఆయా పాఠశాలల నుంచి వచ్చి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-సిద్దిపేట

లయన్స్ క్లబ్ ఆఫ్ సిద్దిపేట, సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా ఎక్స్ సర్వీస్మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు జోజి, ప్రతినిధి వినోద్ మోదని తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ అభయ జ్యోతి మనోవికాస కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించిన ట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి తాము చేసిన రక్తని పంపిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది, అభయ జ్యోతి సిబ్బంది, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాల అమలు

- పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య



నవతెలంగాణ-కోహెడ

ప్రజా ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అమలయ్యాయని పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి సంబరాలను నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి లక్ష్మి గార్డెన్ వరకు మండల నాయకులతో కలిసి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే మండలానికి రూ.కోటి పైబడి నిధులు వచ్చాయన్నారు. అలాగే 120 కళ్యాణలక్ష్మి చెక్కులు, 259 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, రెండు వాటర్ ట్యాంక్‌లు, రెండు చెక్ డ్యామ్‌లు మంజూరైనట్లు తెలిపారు. సింగరాయ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుంటున్నారని, బస్వాపూర్, తంగళ్ళపల్లి, కూరెళ్ళ గ్రామాల నుంచి సింగరాయ జాతరకు రోడ్డు మార్గాలను ఏర్పాటు చెసేందుకు చొరవ తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ బోయిని నిర్మల జయరాజ్, మాజీ సర్పంచ్‌లు గొరిట్యాల లక్ష్మణ్, శెట్టి సుధాకర్, మండల కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్, సీనియర్ నాయకులు బస్వరాజు శంకర్, పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా పాపని నరేష్



నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నికల్లో రాయపోల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు పాపని నరేష్ ఎన్నికయ్యాడు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాయపోల్ మండల యూత్ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు పార్టీ బలోపేతం చేసి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

ప్రజా పాలన సంబరాలు ట్రైలర్..సినిమా ముందుంది

- సిద్దిపేట కాంగ్రెస్ ఇన్చార్జి పూజల హరికృష్ణ




నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ప్రజా పాలన సంబరాలు ఇది ట్రైలర్ మాత్రమే అని తెలంగాణ అభివృద్ధి సినిమా ముందు ఉందని సిద్దిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. శనివారం నారాయణరావుపేట మండల పరిధిలో ప్రజా పాలన విజయోత్సవ సందర్భంగా ఏఐసీసీ జిల్లా కోఆర్డినేటర్ నారాయణరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రైతుల, మహిళా ప్రజల పండుగని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, రూ.2లక్షల రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ కమిటీల ద్వారా నిజమైన అర్హులకు ఇంటికి వెళ్లి మంజూరు చేస్తారన్నారు. సిద్దిపేటకు 3500 ఇండ్లు రాబోతున్నవని అర్హులైన పేదవారికి లబ్ధి చేకూరుతుందన్నారు. నేను ఓడిపోయిన ప్రజల ముందు ఉండి ప్రజల సేవ చేస్తానని ఓట్లు వేసుకొని గెలిచిన వారికి ప్రజలు గుర్తుకు రావడం లేదా అని గుర్తు చేశారు. నారాయణరావుపేట మండలం ఏర్పడి పదేండ్లు గడిచిన సోంత భవనాలు లేవన్నారు. త్వరలోనే మంత్రుల, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నారా యణరావుపేట మండల కేంద్రానికి కావలసిన భవనాలు నిధులు మంజూరు చేపిస్తానని అన్నారు. మండలాన్ని మరింత అభివృద్ధి కావాలంటే రాబో యే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్మా రామచంద్రం మండల యూత్ అధ్యక్షులు కరుణాకర్ ,రాష్ట్ర ఫిషర్ సెక్రెటరీ గౌటి బాబేష్, జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మందపాండు, గ్రామ శాఖ అధ్యక్షులు బిట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతల రాజు వీర్, మహిళా అధ్యక్షులు ఉమా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తి

- మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్



నవతెలంగాణ-గజ్వేల్

రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గతంలోనే మున్సిపల్ కార్యాలయం, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల ప్రతిపాదన జరిగిందని గుర్తు చేశారు. అంతేకాకుండా డంప్ యార్డు సైతం తన హయంలోనే జరిగిందని చివరి దశలో ఉన్నాయన్నారు. పార్టీలకతీతంగా గతంలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. గత ఏడాది కాలంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అమలు జరిగినట్టు పేర్కొన్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇళ్లలో పేదలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మున్సిపల్ పరిధిలోని గజ్వేల్, ప్రజ్ఞాపూర్, ముట్రాజ్ పల్లి, క్యాసారం, గుండన పల్లి, రాజిరెడ్డిపల్లి, సంగుపల్లి తదితర గ్రామాల్లో పేదలను గుర్తిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు, గ్యాస్ ఉచితంగా అందిస్తున్నారని చెప్పారు. మహిళలకు భరోసా పథకాలను త్వరలోనే అమలు చేస్తారని చెప్పారు. రైతులకు.రూ 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గజ్వేల్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్ చుట్టూ నర్సారెడ్డి నాయకత్వంలో షాపింగ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పనిచేస్తుందని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, నక్క రేగొండ, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఖాతాదారురాలికి మరొకరి ఆధార్ అనుసంధానం...!



-యూనియన్ బ్యాంక్ ఉద్యోగుల నిర్వాకం
-వ్యవసాయ శాఖ అధికారుల తప్పిదమంటూ దాటవేత

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఖాతాదారురాలికి ఉద్యోగులు మరో ఖాతాదారురాలి ఆధార్ నంబర్ అనుసంధానం చేయడంతో రుణమాఫీ వర్తించని దుస్థితి నెలకొంది. మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఇట్టిరెడ్డిపల్లికి చెందిన మహిళ రైతు వెధిరే పోచవ్వ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ యందు వ్యవసాయ రుణం తీసుకుంది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాభితాలో పేరు రాకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులను బాధిత మహిళ రైతు కుటుంబ సభ్యులు సంప్రదించి సమస్యను తెలుసుకున్నారు. బ్యాంక్ ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల బాధిత మహిళ రైతు ఖాతాకు మరోక మహిళ ఖాతాదారురాలి ఆధార్ అనుసంధానం చేయడంతో రుణమాఫీకి సమస్య ఏర్పడిందని గ్రహించారు. సమస్యను పరిష్కరించాలని బ్యాంక్ శాఖ ఉద్యోగులను సంప్రదిస్తే వ్యవసాయ శాఖ అధికారుల తప్పిదమంటూ దాట వేస్తూ అయోమయానికి గురిచేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేల చోరవ చూపి న్యాయం చేయాలని బాధిత మహిళ రైతు కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

గ్రామ క్రీడాకారులను ప్రపంచానికి అందించాలి

నవతెలంగాణ-చేర్యాల



గ్రామాల్లో ఉన్న క్రీడాకారులను గుర్తించి ప్రపంచానికి అందించాలని జెడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు, ప్రేమలత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భిక్షం అన్నారు. మండలం ముస్త్యాల గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో శనివారం సీఎం కప్పు-2024 గ్రామ స్థాయి క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి క్రీడాకారులను ఒలింపిక్స్ వరకు పంపించి మెడల్స్ సాధించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. మారుతున్న కాలంలో ప్రజలు సామాజిక మాధ్యామాలకు బానిసై క్రీడలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. శారీరక,మానసిక ధృఢత్వానికి ప్రతి వ్యక్తి క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డి. శివకుమార్, రెండు పాఠశాలల విద్యార్థులు, గ్రామంలోని క్రీడాకారులు, పీఈటీలు స్వాతి, భాస్కర్, పంచాయతీ కార్యదర్శి బోజు నరేష్, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-వర్గల్



మండల కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యాలయంలోని పరిసరాలను పరిశీలించారు. విద్యాలయ ఆవరణం శుభ్రంగా ఉండడంతో అభినదించారు. విద్యార్థుల భోజన మెనును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారపదార్థాలు అందజేయాలని సూచించారు. విద్యాలయంలో పాత భవనంలో కొన్ని రిపేర్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ రాజేందర్ కలెక్టర్‌కి వివరించారు. ఎమర్జెన్సీ సమయంలో వైద్య సేవల కోసం వాహనం అవసరమని కలెక్టర్‌కి విన్నవించగా వారు సానుకూలంగా స్పందించారు. వారి వెంట అధికారులు, తదితరులు ఉన్నారు.

మెకానిక్ మృతి..



ఫైల్

నవతెలంగాణ-బెజ్జంకి

మెకానిక్ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన ప్రభాకర్(55) మండలంలో మెకానిక్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతిని భార్య మూడు రోజుల క్రితం వివాహాది శుభకార్యానికి వెళ్లడంతో ఇంటిలో ప్రభాకర్ ఒంటరిగా ఉంటున్నాడు. మృతుని భార్య ఇంటికి వచ్చి గమనించి చూడడంతో ప్రభాకర్ మంచంలో నోటి నుంచి బుడగలు వచ్చి మృతి చెంది ఉన్నాడు. పోలీసులకు సమాచారం తెలియజేయడంతో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం

-కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్

నవతెలంగాణ-చేర్యాల



రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేదలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండల పరిధిలోని ముస్త్యాల గ్రామానికి చెందిన నిరుపేదలు వివిధ రకాల వ్యాధులతో బాధ పడుతుండగా వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు కావడంతో ఈ విషయాన్ని కిరణ్ కుమార్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా సుమారు రూ.లక్షను మంజూరు చేయించి ఆ చెక్కులను శనివారం లబ్ధిదారులకు ఆయన అందజేశారు. చెక్కులను అందుకున్న వారిలో చేర్యాల పట్టణానికి చెందిన దేవయ్య, నారాయణ, నాజియా కౌశర్, రాజేశ్వరి, ముస్త్యాల గ్రామానికి చెందిన తార ఉన్నారు. ఈ సందర్భంగా బాధితులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించిన కిరణ్ కుమార్, సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-చేర్యాల



ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, కమిషనర్ ఎస్.నాగేందర్, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, నాయకులు పాల్గొన్నారు.

ముసాయిదా పోలింగ్ స్టేషన్స్ జాబితా ప్రచురణ

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ ఆఫీసులో శనివారం 2వ, సాదారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు, 2024 భాగంగా సిద్దిపేట జిల్లాలోని 491 గ్రామ పంచాయతీలో 4350 ముసాయిదా పోలింగ్ స్టేషన్స్ జాబితా సంబందింత గ్రామ పంచాయతీల యందు, మండల పరిషత్ కార్యాలయము యందు, జిల్లా పంచాయతీ కార్యాలయము యందు ప్రచురణ చేయబడినది అని ఒక ప్రకటనలో తెలిపారు,

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని అయా గ్రామాల్లో ఓటింగ్ కేంద్రాల ముసా యిదా జాభితాను పంచాయతీ కార్యదర్శుల విడుదల చేశారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణం వద్ద పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి ఓటింగ్ కేంద్రాల ముసాయిదా జాభితాను ప్రకటించారు. కారోబార్ బోనగిరి లక్ష్మన్, స్థానికులు పాల్గొన్నారు.

తుఫాను ప్రభావంతో వర్షం

నవతెలంగాణ-నంగునూరు

తుఫాను ప్రభావంతో శనివారం వర్షం పడగానే రైతులు ఉరుకులు పరుగులు పెట్టారు. నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం సాయంత్రం అక్కడక్కడా చినుకులు పడ్డాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యంపై కప్పులు కప్పేందుకు రైతులు ఉరుకులు పరుగులు తీశారు. అదే విధంగా రోడ్ల మీద ఆరబెట్టినా ధాన్యం కాపాడుకోవడానికి సైతం తిప్పలు పడ్డారు. కోతకు వచ్చిన వరిపంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. వర్షం కారణంగా కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావంతో వాతావరణ పూర్తిగా చల్లబడింది. రాగల రెండు మూడు రోజులు వర్షాలు కురిసే సూచన ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత


-రూ.1.23 లక్షల డిపాజిట్ పత్రమందజేసిన తోటి విద్యార్థులు

నవతెలంగాణ-బెజ్జంకి



అనారోగ్య కారణంతో మృతి చెందిన తోటి మిత్రుడి కుటుంబానికి సహచర స్నేహితులు ఆర్థిక సాయమందజేసి చేయూతగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన ఐలేని మహేందర్ రెడ్డి అనారోగ్యంతో గత కొద్ది నెలల క్రితం మృతి చెందాడు. 1997-98 పదో తరగతి సహచర మిత్రులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తమ వంతు చేయూతగా రూ.1.23 లక్షల డిపాజిట్ పత్రం కుటుంబ సభ్యులకు అందజేశారు.స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయమందజేసి అండగా నిలిచిన సహచర మిత్రులను పలువురు అభినందించారు.

నాయకులకు సన్మానం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాంద్రాల దాము, మార్కెట్ డైరెక్టర్లు బైకని శ్రీనివాస్, పత్తిపాక త్రిమూర్తి, కరోంటోత్ రవిలకు కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత సంక్షేమ బోర్డుకు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

- కనీస వేతనంగా రూ.26 వేలు అందించాలి
- చేనేత పడుగు పేకల ఆత్మీయ కలయికను జయప్రదం చేయండి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్



నవతెలంగాణ-దుబ్బాక

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సంక్షేమ బోర్డుకు రూ.1000 కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని, చేనేత కార్మికులకు రూ 26 వేలు కనీస వేతనంగా చెల్లించాలని, బట్టల కొనుగోలుపై విధిస్తున్న జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు. ఈనెల 10 న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన "చేనేత పడుగు పేకల ఆత్మీయ కలయిక "ను జయప్రదం చేయాలని కోరారు. చేనేత కార్మికుల స్థితిగతుల పైన సెప్టెంబర్ 22 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన అధ్యయన యాత్ర శనివారం సిద్దిపేట జిల్లా దుబ్బాకకు చేరింది. పట్టణంలోని చేనేత సహకార సంఘంతో పాటు ఈ ప్రాంతంలో పనిచేస్తున్న చేనేత కార్మికుల సమస్యల పైన "తెలంగాణ చేనేత కార్మిక సంఘం" ఆధ్వర్యంలో బృందం నేతలు అధ్యయనం చేసి మాట్లాడారు. నేడు చేతినిండా పని,సరైన వేతనాలు లేక చేనేత కార్మికుల కుటుంబాలు కడు దుర్భర స్థితిలో జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుబ్బాక ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన చేనేత వస్త్ర ఉత్పత్తి, చేనేత కార్మికులు ఉన్నారని గుర్తుచేశారు. దుబ్బాకలో మరింత నాణ్యత కలిగినటువంటి బట్టలను ఉత్పత్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఇక్కడ ఉన్నటువంటి సొసైటీ ఇన్ చార్జీగా ఉన్న ఏడీ ప్రవీణ్ ఆ దిశగా కృషిచేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానాన్ని వెంటనే రద్దుచేసి చేనేత సహకార సంఘాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ మాట్లాడుతూ చేనేత కార్మికులందరు కుల, మత, ప్రాంత, రాజకీయ అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా విశాల ప్రాతిపదికపై సంఘటిత ఉద్యమాలతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. చేనేత పరిశ్రమ కార్మికుల ఉపాధి సంక్షేమం అభివృద్ధి బోర్డుని ఏర్పాటుచేయాలని, ప్రతి చేనేత కార్మికుడికి రూ.5 లక్షల పెట్టుబడి సహాయం అందించాలని, త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని తిరిగి కొనసాగించాలని, నూలు రంగులు సబ్సిడీ పథకం, నగదు బదిలీ కొనసాగించాలనీ డిమాండ్ చేశారు.ఇల్లు లేని చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్ పథకాన్ని పునరుద్ధరించి,ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరారు.చేనేత రుణాలు మాఫీ చేసి, చేనేత సహకార సంఘాలలో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కోద్వారా కొనుగోలు చేసి నిధులను వెంటనే విడుదల చేయాలని,చేనేత సహకార సంఘాలకు,టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం- రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి రాష్ట్రవ్యాప్తంగా గత 15 రోజులుగా నిర్వహించిన అధ్యయనం ద్వారా వచ్చిన సమస్యలను ఆ ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో దుబ్బాక ప్రాంతంలోని చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ అధ్యయన కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళి, సహాయ కార్యదర్శి నరహరి,సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జీ.భాస్కర్,దుబ్బాక చేనేత కార్మికులు సామలేటి రాజేందర్,మల్లేశం,రాజేశం, ఎల్లప్ప, సుజాత, లొంక రాజమౌళి, జనార్దన్, పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ నిర్వహణపై అవగాహన

నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ నిర్వాణ, పారిశుద్ధ్య పనులు, సిబ్బంది విధులు తదితర కార్యక్రమాలపై కొండపాక మండలం దుద్దెడ గ్రామపంచాయతీలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం సిద్దిపేటకు చెందిన ఆద్య పాఠశాల విద్యార్థులు సందర్శించి నిర్వాణ గురించి పలు అంశాలపై పంచాయతీ కార్యదర్శి చక్రపాణి, మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ గౌడ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహదేవ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు గ్రామపంచాయతీ నిర్వహణ అవగాహన కోసం విద్యార్థులను తీసుకువచ్చినందుకు పాఠశాల కరస్పాండెంట్ మాధవి లతను అభినందించారు. ప్రిన్సిపాల్ అనుశ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వేతనాలు కటింగ్‌కు నిరసనగా విధుల బహిష్కరణ

- మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయింపు
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల వేతనాలు కటింగ్ చేసి వేయడంతో విధులను బహిష్కరించి పాత మున్సిపల్ కార్యాలయం నుంచి కొత్త మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి గేటు ముందు బైటాయింపు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య మాట్లాడుతూ డ్యూటీ కి రాలేదని కారణంతో కటింగ్ చేసిన వేతనాలు వెంటనే ఇవ్వాలని కార్మికులకు వారాంతపు సెలవులు, జాతీయ, పండుగ, క్యాజువల్, సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ డ్రెస్సులు, నూనె సబ్బులు చీపురు కట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ శానిటైజెన్స్పెక్టర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సంగారెడ్డి రవీందర్‌తో మాట్లాడించారు.కార్మికులందరికీ వారాంతపు సెలవులు ఇస్తానని ఒప్పుకోన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్దకు మున్సిపల్ చైర్మెన్ వచ్చి కటింగ్ చేసిన వేతనాలు, డ్రెస్సులు, సబ్బులు, చీపురు కట్టలు, ఇతర సమస్యలపై కమిషనర్‌తో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, కుమార్ స్వామి, నర్సింలు, బాలయ్య పాల్గొన్నారు.

ఏడాది అభివృద్ధిలో ఏడారిగా సిద్దిపేట

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

పదేళ్లలో పరుగులు పెట్టిన సిద్దిపేట ఏడాదిలో అభివృద్ధి ఏడారిగా మారిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. కాంగ్రెస్‌కి చెందిన నాయకులు పైస రామకృష్ణ హరీశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ప్రగతి పరుగులు పెట్టిన సిద్దిపేటలో ప్రగతి నివేదన నాటి మాట అయితే ప్రగతి ఆవేదనగా మార్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు అయిన పనులు రద్దు చేయడం, మధ్యలో పనులు ఆపడం, సిద్దిపేట ప్రజల పట్ల కక్ష సాదించడం ఎందుకు అని ప్రశ్నించారు. శిల్పారామం, రంగనాయక సాగర్ టూరిజం, ఆసుపత్రి, రోడ్లు ఇతర ఎన్నో పనులు అర్థాంతరంగా అపారనీ, కొత్తవి ఇవ్వకపోగ పాతవి ఆపడం ఎంత వరకు సమంజసం అని అగ్రహం వ్యక్తం చేసారు. సిద్దిపేట కాంగ్రెస్‌కి ప్రజా ప్రయోజనాలు పట్టవా, ఏడాదిలో సిద్దిపేటకు ఒక్క మంచి పని చేశారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలనీ, సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపరని మండిపడ్డారు. సిద్దిపేట ప్రజల కొరకు అభివృద్ధి పనులు జరిగే వరకు పోరాటం చేస్తామనీ, ఎల్లుండి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నిస్తా, అభివృద్ధి కొనసాగించే వరకు, రద్దు చేసిన పనులు ప్రారంభం అయ్యో వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్ రెడ్డి, సురేష్, విఠోబా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో పేదల జీవితాల్లో వెలుగులు



నవతెలంగాణ-సిద్దిపేట

6 గ్యారంటీలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రజా పాలన ప్రభుత్వమని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షులు వహాబ్, ఎన్ఎస్‌యూఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అజ్మత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాషద్‌లు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో మహిళా ప్రయాణికులకు లబ్ధి, రూ.1500 కోట్లు ఆదా అని అన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు విద్యుత్ వాడే గృహాలకు ఉచిత కరెంట్ అందిస్తూ కోట్లాది కుటుంబాలకు బాసటగా నిలిచారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం రూ. 5 లక్షల పరిమితి రూ.10 లక్షల వరకు పెంచారని అన్నారు. అనేక రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాలను నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవీణ్, పవన్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితునికి నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ-మద్దూరు



చేర్యాల మండలంలోని ముస్త్యాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1987లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ప్రతి నెల నిత్యవసర సరుకులు అందజేసేందుకు ముందుకు వచ్చి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మద్దూరు మండలంలోని సలాక్ పూర్, గ్రామానికి చెందిన స్నేహితుడు నరసింహచారి, తన తల్లితో పాటు బంధువుల తల్లిని తనతో పాటు ఉంచుకొని సేవ చేస్తున్నాడు. నరసింహ చారి, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న తోటి స్నేహితులు అతని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. శనివారం చిన్ననాటి స్నేహితుని ఇంటికి వెళ్లి అతనికి మేమున్నామంటూ ధైర్యం చెప్పి ప్రతినెల రూ.2వేలు విలువచేసే నిత్యవసర వస్తువులను అందజేస్తామని తెలిపారు. మాజీ ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు చంద్రారెడ్డి, వీర మల్లయ్య, శ్రీను, చంద్రశేఖర్ రెడ్డి, సత్యం, నర్సింలు, నరహరి, పూర్ణచందర్, ఎల్లారెడ్డి, తదితరులున్నారు

కళాశాలలో స్త్రీ హింస వ్యతిరేక పక్షోత్సవాలు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా మహిళా సాధికారత కేంద్రం, స్నేహిత సపోర్ట్ సెంటర్ సమన్వయంతో రంగనాయక స్వామి ఫార్మసీ కళాశాలలో స్త్రీ హింస వ్యతిరేక పక్షోత్సవాల సందర్భంగా జెండర్ అసమానతల గురించి కౌన్సిలర్స్ విద్యార్థులకు వివరించారు. బాల్యవివాహాలు, మహిళలు, పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ వాసవి, జెండర్ స్పెషలిస్ట్ లావణ్య, స్నేహిత సపోర్ట్ సెంటర్ కోఆర్డినేటర్ సన సైకో, సోషల్ కౌన్సిలర్ వసంత, ఫీల్డ్ ఆర్గనైజర్ స్వరూప, కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

- మహిళా కబడ్డీ జట్టుకు శుభాకాంక్షలు
- ఎన్‌సీ సంతోష్



నవతెలంగాణ-గజ్వేల్

క్రీడల్లో విజయం సాధించి సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ అన్నారు. 71వ రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలకు వెళుతున్న సిద్దిపేట జిల్లా మహిళా కబడ్డీ జట్టుకుశనివారం ఆయన మాట్లాడుతూ మహిళా క్రీడాకారులు మంచి పట్టుదలతో కబడ్డీ పోటీలకు సిద్ధమై వెళ్తున్నారని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు అన్నారు. సిద్దిపేట జిల్లాకు మహిళా క్రీడాకారులు శ్రమించి ఉత్సవంతో కబడ్డీ పోటీలో పాల్గొని మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం మహిళా కబడ్డీ జట్టుకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కన్న యాదవ్, టీపీటీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ సౌజన్యంతో ఏకరుప దస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కన్నా యాదవ్ రాజేష్‌ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివకుమార్, జాయింట్ సెక్రెటరీ మహేష్, కార్యవర్గ సభ్యులు సంపత్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్, ఉత్తనూరి సంపత్, బీసీ నాయకుడు మల్లేశం, కబడ్డీ క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

సీఎం కప్పు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈఓ వరదరాజు



నవతెలంగాణ-మద్దూరు

సీఎం కప్పు క్రీడలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని మద్దూరు ఎంఈఓ వరదరాజు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన సీఎం కప్ క్రీడలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కప్ క్రీడల పోటీల భాగంగా వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు చంద్రభాను, పీఈటీ ఇంతియాజ్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఇథనాల్ పరిశ్రమ

- జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులు తమ ఆర్థిక స్వార్థ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణను విస్మరించి దొడ్డిదారిన అనుమతులు జారీ చేశారని మండలంలో గుగ్గిల్ల, పోతారం గ్రామ శివారుల్లో ఇథానాల్ పరిశ్రమల పాపం బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ శ్రేణులు బురదజల్లే ప్రయత్నమేనని ప్రజలు ఆలోచన చేయాలని ఆయన కోరారు.

ఎన్నికల హామీలను అమలు చెయ్యరా..?

- బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటరమణ



నవతెలంగాణ-గజ్వేల్

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎప్పుడూ అమలు చేస్తారని బీజేపీ రాష్ట్ర నాయకులు ఎరుపుల వెంకటరమణ ప్రశ్నించారు. శనివారం ఆయన గజ్వేల్‌లో మాట్లాడుతూ కాంగ్రెస్ ఇప్పటివరకు ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిన మహిళలకు తగ్గట్టుగా బస్సులను ఏర్పాటు చేయలేదన్నారు. రైతుల రుణమాఫీ పేరుకే కొందరికి చేసి మిగతా వారిని రైతులుగా గుర్తించకపోవడం సిగ్గుచేటు అన్నారు. రూ.2 లక్షలపై ఉన్నవారు కూడా రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు. ఒక గజ్వేల్ నియోజకవర్గంలోనే అనేక అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయన్నారు. దీంతో అక్కడ అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగకపోవడంతో ప్రజల అసంతృప్తితో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాలపై ఒకే దృష్టితో పనిచేస్తుందని చెప్పారు. ప్రధానమంత్రి నుంచి క్రింది స్థాయి కార్యకర్త అభివృద్ధిపై దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ మార్పు తీసుకొస్తానన్న నాయకులు విగ్రహాలను మారుస్తున్నారని విమర్శించారు.మల్లన్న సాగర్, కొండపో చమ్మ జలాశయంలో భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ప్యాకేజీ ఇవ్వలేకపోయారన్నారు. రేవంత్ రెడ్డి నిర్వాసితులకు హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ప్యాకేజీ విషయంలో స్పందిం చడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా సంక్షేమపై దృష్టి పెట్టాలని కోరారు.

జీవనోపాధి కొరకు కుట్టుమిషన్ అందజేత

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్ వనిత వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో నిరుపేద లాస్యకు జీవనోపాధి కొరకు కుట్టుమి షన్ అందించినట్లు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం కార్యదర్శి మంకాల నాగరాణి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ జీవనోపాధి కొరకు కుట్టుమిషన్ అందించడం గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు జిల్లా గవర్నర్ భానూరి నర్సింలు నుంచి బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల బాధ్యులు మంకాల నవీన్ కుమార్, అధ్యక్షురాలు మర్యాల వాణి, రూప, స్వాతి, హరినాధశర్మ బాలరాజేశం, విఠ్ఠల్, పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఆరు గ్యారంటీలు, అబద్ధపు హామీలను ఎన్నికల్లో ఇచ్చి అధికారంలోకి వచ్చి యేడాది గడిచిన అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని బీజేపీ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సర్వుగారి భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం నుంచి దుబ్బాక నియోజకవర్గం కేంద్రానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం గడిచిన గాని ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా మాట తప్పిందన్నారు. హామీలను అమలు చేసే వరకు ప్రజలు పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ మన్ కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్, బీజేపీ దౌల్తాబాద్ మండల మాజీ అధ్యక్షులు కుమ్మరి నర్సింలు, మాజీ సర్పంచి రామస్వామి గౌడ్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కురుమ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మంచి నాయకులుగా ఎదగండి

- ఏడాదిలోనే యువతకు 50 వేలకు పైగా ఉద్యోగాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- యువజన కాంగ్రెస్ నాయకులకు సంపూర్ణ సహకారం నీలం మధు ముదిరాజ్
- యువజన కాంగ్రెస్ కు నూతనంగా ఎన్నికైన నాయకులకు సన్మానం



నవతెలంగాణ-పటాన్ చెరు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ యువజన కాంగ్రెస్ నేతలుగా ఎదగాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఇటీవల ఆన్లైన్ విధానంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలల్లో గెలుపొందిన వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శనివారం నీలం మధును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని అద్దంకి దయాకర్, బెల్లయ్య నాయక్ లతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో యువతకు పెద్ద పీట వేస్తుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన నిరుద్యోగ యువతకు అండగా నిలబడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని స్పష్టం చేశారు.పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ ప్రతి నేతకు పార్టీ గుర్తించి గౌరవిస్తుందన్నారు. గతంలో యువజన కాంగ్రెస్ నాయకులుగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన యువ నేతలంతా ప్రభుత్వంలో ప్రస్తుతం కీలకంగా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన బల్మూరి వెంకట్ కు ఎమ్మెల్సీగా, అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.పటాన్ చెరు నియోజకవర్గం తో పాటు వివిధ నియోజకవర్గాలలో వివిధ హొదాలలో యువజన కాంగ్రెస్ కు ఎన్నికైన నాయకులంతా పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికైన యువజన నాయకులకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి హనుమంత అనిల్, పటాన్ చెరు అసెంబ్లీ ప్రెసిడెంట్ నవీన్ ముదిరాజ్, మండల్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఉమర్, వైస్ ప్రెసిడెంట్ చిన్న సాయి, ప్రధాన కార్యదర్శి శివ యాదవ్,రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మన్నే నరేందర్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ బాబా, మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు నవోదయ విద్యాలయం కేటాయించడం పట్ల హర్షం

సెంట్రల్ టెలికం బోర్డు సభ్యులు, బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్

నవ తెలంగాణ- పటాన్ చెరు

జిల్లాకు నవోదయ విద్యాలయం కేటాయించడం పట్ల టెలికం బోర్డు సభ్యులు బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కొత్తగా ఏడు 7 జవహర్ నవోదయ విద్యాలయాలు కేటాయించడం చాలా సంతోషకరమన్నారు. తెలంగాణలోని జగిత్యాల, నిజామాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలకు మంజూరైనట్లు చెప్పారు.గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసి వారికి నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తూ రెసిడెన్షియల్ విధానంలో సీబీఎస్ఈ సిలబస్ తో జాతీయ స్థాయి నాణ్యత ప్రమాణాలతో విద్యను అభ్యసించే ఉత్తమ కేంద్రాలు కేంద్రీయ విద్యాలయాలని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో నడుస్తాయని, కేవలం విద్య పైనే కాకుండా పిల్లల యొక్క సమగ్ర అభివృద్ధి, సర్వతోముఖాభివృద్ధితో పాటు, శారీరక, మానసిక, సామాజిక, జాతీయత భావాలు పెంపొందేలా కార్యక్రమాలు అమలుపరచడం నవోదయ విద్యాలయాల ప్రత్యేకత అన్నారు.నవోదయ విద్యాలయాలు ముఖ్యంగా గ్రామీణ స్థాయి ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఒక వరం లాంటిదని, ప్రవేశ



పరీక్షలలో 70 నుంచి 75 శాతం సీట్లు కేవలం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లాకు కేటాయించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ప్రధాని నరేంద్ర మోడీ, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ దేవేందర్ గౌడ్,ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు న్యాయవాది అంగడి బాలరాజు, బిజెపి సీనియర్ నాయకులు న్యాయవాది మక్తల రామ్మోహన్ నాయకులుతలారి ఆంజనేయులు, ధనలక్ష్మి పాల్గొన్నారు,

ఏకగ్రీవంగా తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక





నవతెలంగాణ- రాయికోడ్

రాయికోడ్ మండల తపస్ ఉపాధ్యాయ అధ్యక్షులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగీతం ఉపాధ్యాయులు యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా కోడూరు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ నాయక్ లను ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగిందని జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుక్కప్ప తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యాదయ్య మాట్లాడుతూ ...ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండల అధ్యక్షులు కృష్ణ, జరసంఘం మండల అధ్యక్షులు కృష్ణ ,మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సొంత నిధులతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు

నవతెలంగాణ-కోహిర్

కోహీర్ మండలంలోని కొత్తూర్ (కె) గ్రామంలో సజ్జాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత, ప్రజా నాయ కుడు కె.ప్రసాద్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సంద ర్భంగా మాజీ ఎంపీటీసీ దుర్గప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నేత కె.ప్రసాద్ రెడ్డితో కలసి గ్రామంలో అన్ని గల్లీలు తిరిగి గ్రామంలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత కె.ప్రసా ద్రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ పంచాయ తీలో వున్నా డ్రైనేజ్ సమస్యలను త్వరలో ప్రారంభించి అన్ని గల్లీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పనులు తన సొంత నిధులతో పూర్తి





చేస్తానని హామీనిచ్చారు.అలాగే మిగిలిన సైడ్ డ్రైన్ పనులు మొత్తం పూర్తి చేసి గ్రామ ప్రజలు రోగుల భారిన పడకుండా గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా మంచి వాతావ రణంను తీసుకొస్తానని గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ వాసులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్,నాయకులు రాంచందర్ రెడ్డి,సురేష్,ఊరడి నర్సిములు,ప్రసాద్, రాజు, అబ్రహం, యూత్ కాంగ్రెస్ కోహీర్ మండల ప్రధాన కార్య దర్శి రాథోడ్ సంజీవ్ కుమార్,కిషన్,గ్రామ కాంగ్రెస్ నాయ కులు, యువత పాల్గొన్నారు.

ఈఎస్ఐ, పీఎఫ్ లేకుండా పరిశ్రమల్లో పనిచేయొద్దు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



రోజువారీ, కాంట్రాక్ట్ కూలీలుగా లేదా మరే మరే విధంగానైనా పరిశ్రమలలో పని చేసేందుకు వెళ్తున్న వాళ్లు తప్పకుండా ఇఎస్ఐ, పీఎఫ్ సదుపా యం ఉంటేనే ఆయా కంపెనీల్లో పనిచేయడానికి వెళ్ళాలని బొల్లారం బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఓ కంపెనీలో పని చేస్తూ ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఓ మహిళకు ఇఎస్ఐ సౌకం ర్యం లేకపోవడం వల్ల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లారు. ఆమెకు అక్కడ వైద్యులు రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. వారికి అంత ఖర్చుచేసే ఆర్థిక స్తోమత లేదనా న్నరు. అలాగే ఇఎస్ఐ సౌకర్యం కూడా లేకపో వడం వల్ల ఆ మహిళ చనిపోయిందని గుర్తు చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ లేకపోతే జీతం ఎక్కువ వస్తుందని ఆశపడి వైద్యానికి డబ్బులు లేక ప్రాణాలు కోల్పో వద్దని విజ్ఞప్తి చేశారు. కార్మికులు ఇఎస్ఐ, పీఎఫ్ సదుపాయం లేకుండా పరిశ్ర మల్లో పనిచేయడానికి రమ్మంటే వెళ్ళవద్దని సూచించారు.